




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 1 సంచిక :238 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : తిరుపతి | శనివారం 5 సెప్టెంబర్ 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :238 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : TIRUPATI | SAT 5 SEPTEMBER 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur


# అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్‌ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్‌ఎఫ్‌ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు.

అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్‌ఎఫ్‌ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు.



ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్‌ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.



## రాజమండ్రిలో సగం కాలుష్యానికి
# కారణం ఇదే

- పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు
- రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్
- పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు
- స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం

**పెన్ పవర్ డెస్క్:**రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

**పుష్కర కాలంగా పన్ను ఎగవేత**

2016 నుంచి కాతేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని

- మిగతా 2లో



# కేరళలో నారా లోకేశ్.. అమృతపురిలో 'అమ్మ' ఆశీర్వాదం...

- కేరళలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్
- కొల్లం జిల్లాలోని అమృతపురి ఆశ్రమం సందర్శన
- మాతా అమృతానందమయి ఆశీస్సులు అందుకున్న లోకేశ్
- ఆశ్రమంలోని అమృత విశ్వ విద్యాపీఠాన్ని పరిశీలించిన వైనం
- ఈ పర్యటన వ్యక్తిగతమని, అధికారికం కాదని సమాచారం

- మిగతా 2లో



# ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల

**పెన్ పవర్ డెస్క్:** 2026 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక చేసింది. ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు ఈ అవార్డులను ఖరారు చేశారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం సత్కరించనుంది.

## నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసుల
# 60 ఏళ్ల నిరీక్షణకు తెర

- నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసులకు ఇళ్ల పట్టాల మంజూరు
- 60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం
- 1,215 పేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా కేబినెట్ నిర్ణయం
- మంత్రి నారాయణ చొరవతో సీఎం చంద్రబాబు ఆమోదం
- త్వరలో సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు

- మిగతా 2లో





# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..

**అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!**

- మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్
- డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు
- 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం
- భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్

- మిగతా 2లో

# ఫుకెట్-ఢిల్లీ విమానంలో ప్రమాదం.. డ్రగ్స్ తీసుకున్న పైలట్‌పై ఎయిరిండియా వేటు

- మాదకద్రవ్యాల పరీక్షలో పాజిటివ్‌గా తేలిన పైలట్‌ను తొలగించిన ఎయిర్ ఇండియా
- ఫుకెట్-ఢిల్లీ విమానంలో తీవ్ర ఘటన అనంతరం ఈ చర్యలు తీసుకున్న సంస్థ
- ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందికి గాయాలయ్యాయి
- పైలట్‌పై చర్యలు తీసుకోవాలని ఏఏఐబీ ప్రాథమిక నివేదికలో సిఫారసు
- భద్రత విషయంలో తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టం చేసిన ఎయిర్ ఇండియా

- మిగతా 2లో




## దమ్ముంటే హరీశ్ రావు భార్య
# నాపై పోటీ చేయాలి

- తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్న కవిత
- తాను సీఎం కావాలని కోరుకుంటున్నానని వెల్లడి
- బీజేపీతో హరీశ్ రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపణ

- మిగతా 2లో








## తర్వాత వంతు ద్వారంపూడిదేనటగా.. వరస కేసులు రెడీ అవుతున్నాయా?

కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నిత్యం వివాదాస్పద వ్యాఖ్యలతో నాటి విపక్ష పార్టీలపై విరుచుకుపడిన ద్వారంపూడి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. ఇటీవల పలు కేసుల్లో వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ లు అవుతున్నారు. తర్వాత వంతు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిదేనన్న ప్రచారం ఊపందుకుంది. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో స్థానికంగా ఉన్న జనసేన కార్యకర్తలపై కూడా దాడులు చేయించారన్న ఆరోపణలున్నాయి. అలాగే అనేక భూ వివాదాలు, రేషన్ బియ్యం తరలింపు వంటి ఆరోపణలను ద్వారంపూడి ఎదుర్కొన్నారు. వాటిన్నంటిపై ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణలకు ఆదేశించింది.

**స్థానిక సంస్థల ఎన్నికలలోపేనా?**

స్థానిక సంస్థల ఎన్నికలలోపే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై చర్యలు తీసుకునే అవకాశాలున్నాయన్న ప్రచారం పెద్దయెత్తున జరగుతుంది. ద్వారంపూడిపై విచారణలు, కేసులను ప్రభుత్వం వేగవంతం చేసింది.ద్వారంపూడిపై కూటమి ప్రభుత్వ చర్యలు ప్రారంభించింది.కాకినాడ పోర్టు భూముల కుంభకోణం, బియ్యం స్మగ్లింగ్ వంటి వ్యవహారాలపై ఆయనపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధమయినట్లు తెలిసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయనపై తదుపరి చర్యలు ఉంటాయనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. వరసగా విచారణలు ఒక్కొక్కటిగా పూర్తి కావస్తుండటం ద్వారంపూడిపై క్రిమినల్ చర్యలకు సిఫార్సులు చేస్తుండటంతో నెక్స్ట్ టార్గెట్ ఆయనేనన్న టాక్ మాత్రం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తుంది.

**టీడీఆర్ బాండ్ల కుంభకోణం...**

కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టీడీఆర్ బాండ్ల కుంభకోణం వివాదంలో చిక్కుకుని క్రిమినల్ విచారణను ఎదుర్కొంటున్నారు.టీడీఆర్ బాండ్ల వివాదం మరియు విజిలెన్స్ సిఫార్సులు చేసింది. కాకినాడలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్లాంటు కోసం 23 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, కేవలం 4.66 ఎకరాలను మాత్రమే నకిలీ నోటిఫికేషన్‌తో అత్యవసరంగా సేకరించారన్న ఆరోపణలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా, ఒక నిర్దిష్ట భూ యజమానికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి.ఈ భూమి ముళ్లపొదలతో, వినియోగానికి పనికిరాని లోతట్టు ప్రాంతంలో ఉన్నప్పటికీ టీడీఆర్ బాండ్లు జారీ చేశారనే విమర్శలున్నాయి.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. తనపై కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ద్వారంపూడి వర్గీయులు ఆరోపిస్తున్నారు.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం.. జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్

దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు.

వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి.ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది.ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసుల 60 ఏళ్ల నిరీక్షణకు తెర

నెల్లూరు నగరంలో ఆరు దశాబ్దాలుగా నలుగుతున్న తీవ్రమైన సమస్యకు ఏపీప్రభుత్వం పరిష్కారం చూపింది. సర్వేపల్లి కాలువ కట్టపై నివసిస్తున్న సుమారు 1,215 నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస హక్కు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దశాబ్దాల తరబడి అభద్రతాభావంతో జీవిస్తున్న పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

**ఏళ్ల తరబడి ఎదురుచూపులు..**

గత 60 ఏళ్లుగా సర్వేపల్లి కాలువ కట్టపై వేలాది మంది నిరుపేదలు నివాసముంటున్నారు. అయితే, ఆ స్థలాలకు వారికి చట్టబద్ధమైన హక్కులు లేవు. కాలువ పోరంబోకు భూమి కావడంతో, ఎప్పుడు తమ నివాసాలు ఖాళీ చేయిస్తారోనన్న భయంతోనే వారు జీవనం సాగిస్తున్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు పట్టాలు ఇస్తామని హామీలు ఇచ్చినా, అవి కార్యరూపం దాల్చలేదు. దీంతో అక్కడి ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

**మంత్రి నారాయణ చొరవతో పరిష్కారం..**

ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారాయణ, ఈ దీర్ఘకాలిక సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాలువ కట్ట వాసుల ఇబ్బందులను, వారి ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఇటీవల భగత్ సింగ్ కాలనీ వాసుల సమస్యను పరిష్కరించిన స్ఫూర్తితో, ఈ అంశాన్ని కూడా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, మొత్తం 62.70 ఎకరాల భూమిలో 22.31 ఎకరాలను కెనాల్ పోరంబోకు నుంచి 'ఏడబ్ల్యూ డ్రై'గా వర్గీకరణ మార్చేందుకు ఆమోదం తెలిపారు. ఈ ప్రక్రియలో కాలువ నిర్వహణ హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ నిర్ణయంతో 1,215 కుటుంబాలకు అధికారికంగా ఇళ్ల పట్టాలు పొందేందుకు మార్గం సుగమమైంది.ప్రభుత్వ నిర్ణయం పట్ల మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. 60 ఏళ్ల కలను నిజం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. కేబినెట్ నిర్ణయంతో సర్వేపల్లి కాలువ కట్ట వాసులు సంబరాలు చేసుకుంటున్నారు. తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# దమ్ముంటే హరీశ్ రావు భార్య నాపై పోటీ చేయాలి

తెలంగాణలో రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి చేరాయి. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత... బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ధైర్యముంటే హరీశ్‌రావు తన భార్యను తనపై పోటీకి దింపాలని బహిరంగ సవాల్ విసిరారు. తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించిన కవిత... హరీశ్‌రావు నేరుగా బరిలోకి రాకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమని భావిస్తే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన తన భార్యను బరిలోకి దించవచ్చని, ఆమె తనపై పోటీ చేసినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. గతంలో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేసిన కవిత...

వచ్చే ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజక వర్గాల నుంచి పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటు న్నట్లు సంకేతాలిచ్చారు.ఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను కవిత బహిరంగంగా వెల్లడించారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు బీజేపీతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

## ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..

జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

**భారత స్థిరత్వం కీలకం**

భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు.

**రక్షణ బంధం మరింత బలోపేతం**

భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.

**వరుస పర్యటనలతో బంధం బలోపేతం**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

**క్వాడ్‌పై అమెరికా ప్రత్యేక ఆసక్తి**

భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

# రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే

మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు.

**గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యం**

అధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

**పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం**

పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారు.

**ఇక ఉపేక్షించేది లేదు..**

నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు.

ఈ నేపథ్యంలో తక్షణమే సమన్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పుకెట్-ఢిల్లీ విమానంలో ప్రమాదం.. డ్రగ్స్ తీసుకున్న పైలట్‌పై ఎయిరిండియా వేటు

విమాన ప్రయాణికుల భద్రతను ప్రమాదంలోకి నెట్టిన ఓ పైలట్‌పై ఎయిర్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. మాదకద్రవ్యాల (సైకోయాక్టివ్ సబ్‌స్టాన్స్) పరీక్షలో పాజిటివ్‌గా తేలడంతో పైలట్-ఇన్-కమాండ్ (పీఐసీ)ని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించినట్లు శుక్రవారం ప్రకటించింది. ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలో తీవ్రమైన ఘటన చోటుచేసుకున్న అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఈ విషయం బయటపడింది.

భద్రతా నిబంధనల ఉల్లంఘన విషయంలో తమది "జీరో-టాలరెన్స్" విధానమని ఎయిర్ ఇండియా ప్రతినిధి స్పష్టం చేశారు. "ఫుకెట్-ఢిల్లీ విమాన పైలట్ మాదకద్రవ్యాల పరీక్షలో పాజిటివ్‌గా తేలారు. భద్రత, ఫిట్‌నెస్ లేదా ఇతర నియంత్రణ నిబంధనల ఉల్లంఘనను ఏమాత్రం సహించబోము. ఈ కారణంగా ఆ పైలట్ సేవలను తక్షణమే రద్దు చేశాం" అని ఆయన తెలిపారు.ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక దర్యాప్తు నివేదికను విడుదల చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పైలట్ డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా తేలడం తీవ్రమైన ఆందోళన కలిగించే అంశమని, దీనిపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఏఐబీ తన నివేదికలో సిఫారసు చేసింది.

**ఏం జరిగింది?**

వివరాల ప్రకారం, ఆగస్టు 4న 137 మంది ప్రయాణికులు, ఆరుగురు క్యాబిన్ సిబ్బంది, ఇద్దరు పైలట్లతో కలిపి మొత్తం 145 మందితో ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్‌బస్ ఏ320 విమానం (ఏఐ-2379) ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. విమానం ఒడిశా గగనతలంలో 36,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా, దానిలోని మూడు హైడ్రాలిక్ వ్యవస్థలు ఒకేసారి విఫలమయ్యాయి. దీంతో విమానం అదుపుతప్పి ఒక్కసారిగా 372 అడుగులు పైకి వెళ్లి, ఆ తర్వాత 292 అడుగులు కిందికి వచ్చేసింది. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు.ఘటన అనంతరం ఢిల్లీలో ఇద్దరు పైలట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో ఇద్దరికీ నెగెటివ్ రాగా, మాదకద్రవ్యాల పరీక్షలో పీఐసీకి "నాన్-నెగెటివ్" ఫలితం వచ్చింది. అనంతరం నిర్ధారణ కోసం ఇద్దరి రక్త నమూనాలను ల్యాబొరేటరీకి పంపగా, పీఐసీ డ్రగ్స్ తీసుకున్నట్లు మరోసారి నిర్ధారణ అయింది. కో-పైలట్ ఫలితాలు మాత్రం నెగెటివ్‌గా వచ్చాయి. ఈ ఘటనపై సాంకేతిక, ఇతర అంశాలపై ఏఏఐబీ పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగిస్తోంది. విమానం బయలుదేరే ముందు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి సమస్యలు లేవని నివేదిక పేర్కొంది.

## కేరళలో నారా లోకేశ్.. అమృతపురిలో 'అమ్మ' ఆశీర్వాదం...

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కేరళలో పర్యటించారు. కొల్లం జిల్లాలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రమైన మాతా అమృతానందమయి (అమ్మ) ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మను దర్శించుకుని ఆమె ఆశీస్సులు అందుకున్నారు. ఇది పూర్తిగా లోకేశ్ వ్యక్తిగత పర్యటన అని, అధికారిక కార్యక్రమం కాదని తెలుస్తోంది.అమృతపురిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆశ్రమంలో లోకేశ్ దాదాపు మూడు గంటల పాటు గడిపారు. ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మను కలుసుకుని ఆశీర్వాదం పొందారు. ఆశ్రమంలోని గజరాజులకు పండ్లు అందించారు. ఈ పర్యటన తనకు ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తినిచ్చిందని లోకేశ్ పేర్కొన్నారు. తన పర్యటనకు సంబంధించిన వివరాలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.ఈ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా లోకేశ్ అక్కడి విద్యాసంస్థలను కూడా పరిశీలించారు. ఆశ్రమం ఆధ్వర్యంలో నడుస్తున్న అమృత విశ్వ విద్యాపీఠంతో పాటు, అమృత ఆయుర్వేద కళాశాలను ఆయన సందర్శించారు. అక్కడి విద్యాబోధన, మౌలిక సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాపీఠాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ద్రవ్యోల్బణం, లిక్విడిటీ ఒత్తిడి.. రెపో రేటు పెంపునకు సిద్ధమవుతున్న ఆర్బీఐ?

- మొదటి పేజి తరువాయి

రూపాయి నిధుల వల్ల ఏర్పడిన అదనపు లిక్విడిటీ మరోవైపు.. ఈ రెండింటి మధ్య భారత ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఇన్వెస్టర్లు సంక్లిష్టమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారని నివేదిక విశ్లేషించింది. ఈ అదనపు నగదు ప్రవాహం కారణంగా ఓవర్‌నైట్ వడ్డీ రేట్లు, ఆర్బీఐ పాలసీ రేటు కంటే చాలా తక్కువ స్థాయికి పడిపోయాయని తెలిపింది. ఈ అసమతుల్యతను సరిదిద్దడానికి ఆర్బీఐ త్వరలోనే రంగంలోకి దిగాల్సి ఉంటుందని పేర్కొంది.ఈ పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఆర్బీఐ ఎంత వేగంగా చర్యలు తీసుకుంటుందన్న దానిపైనే భవిష్యత్తు ఆధారపడి ఉందని నివేదిక అభిప్రాయపడింది. ఓవర్‌నైట్ రేట్లను తిరిగి పాలసీ రేట్లతో అనుసంధానించడం, మధ్యకాలికంగా ఉన్న అదనపు లిక్విడిటీని తగ్గించడం, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని రెపో రేటు పెంపుపై ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయం తీసుకోవడం వంటి చర్యలు ఉంటాయని అంచనా వేసింది. ఎఫ్ఎక్స్ స్వాప్స్, ఎంఎస్ఎస్ బాండ్లు, ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ (ఓఎంఓ) అమ్మకాలు, అవసరమైతే నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్) పెంపు వంటి చర్యలను మార్కెట్ వర్గాలు ఆశిస్తున్నాయని తెలిపింది.మధ్యప్రాచ్యంలో మళ్లీ ఉద్రిక్తతలు పెరగడంతో ఇంధన ధరలు పెరగడం, వ్యవసాయ ఉత్పత్తులతో సహా ఇతర కమొడిటీల ధరల్లో ఒత్తిడి వంటి అంతర్జాతీయ అంశాలు ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తున్నాయని నివేదిక గుర్తు చేసింది. దీనికి తోడు, దేశంలో రుతుపవనాలు అస్తవ్యస్తంగా ఉండటం, జీడీపీ వృద్ధి బలంగా నమోదు కావడం, రుణ వృద్ధి సుమారు 18 శాతంగా ఉండటం వంటి స్థానిక పరిస్థితులు కూడా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను పెంచుతున్నాయని వివరించింది.ఇప్పటివరకు వెలువడిన గణాంకాలు ఆర్బీఐకి కొంత ఊరటనిచ్చినప్పటికీ, ఇటీవలి ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశపు మినిట్స్.. సభ్యుల వైఖరి కఠినంగా మారుతోందనడానికి సంకేతమని నివేదిక అభిప్రాయపడింది. ప్రపంచవ్యాప్తంగా ధరల ఒత్తిళ్లు మరింత తీవ్రమవుతున్న తరుణంలో, ప్రస్తుత పాలసీ వైఖరిపై ఎంపీసీ సభ్యులలో అసౌకర్యం పెరుగుతోందని అంచనా వేసింది.

# కృష్ణాష్టమి సందర్భంగా 'కృష్ణవనం'లో మొక్కలు నాటిన యోగా శిక్షకులు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 04:**
కృష్ణాష్టమిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి శుకబ్రహ్మ ఆశ్రమంలోని కృష్ణవనంలో మొక్కలు నాటే కార్యక్రమానికి యోగా శిక్షకులు శ్రీకారం చుట్టారు. యోగా మాస్టర్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగా శిక్షకులు కృష్ణ పరమాత్మునికి ప్రీతికరమైన తులసి, పారిజాతం తదితర మొక్కలను నాటారు. కార్యక్రమానికి ముందుగా కృష్ణవనంలోని శ్రీకృష్ణ భగవాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు కృష్ణ నామస్మరణలతో భజనలు నిర్వహించి భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా | తిరుపతి | చిత్తూరు | వై.ఎస్.ఆర్. కడప

# క్రీడాకారులను ప్రోత్సహించాలి









**- ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్**

**- మెడల్స్ సాధించిన గూడూరు క్రీడాకారులకు రూ.50 వేల నగదు బహుమతి**

**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 04:**
రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అమరావతి క్రీడాపోటీలలో గూడూరు నుంచి పాల్గొని ఆర్చరీ, హాకీ విభాగాల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అభినందించారు. శుక్రవారం అల్లూరు ఆదిశేషారెడ్డి గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన క్రీడాకారులకు రూ.50 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గూడూరు పేరును నిలబెట్టిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి గూడూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు.

**టీచర్స్ క్రికెట్ లీగ్ విజేతలకు బహుమతులు**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన ఉమ్మడి నెల్లూరు జిల్లా టీచర్స్ క్రికెట్ లీగ్ ముగింపు కార్యక్రమం అల్లూరు ఆదిశేషారెడ్డి గ్రౌండ్‌లో జరిగింది. ఈ సందర్భంగా లీగ్‌లో విజేతగా నిలిచిన జట్టు, రన్నరప్ జట్టుకు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యాబోధనతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. క్రీడా స్ఫూర్తితో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

# కృష్ణభక్తితో పులకించిన ప్యాపిలి

**ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**



**ప్యాపిలి,(పెన్ పవర్):**
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధా సేవ సమితి, ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. త్రైత సిద్ధాంతం ప్రకారం అణువణువునా వ్యాపించిన పరమాత్మ ధర్మ సంస్థాపన కోసం భూమిపై అవతరించిన దేవాదిదేవుడు శ్రీకృష్ణుడని సభ్యులు తెలిపారు. శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి సభ్యులు కేశవులు, రమణ, మధు, రామంజి, డాక్టర్ సురేష్, కొత్తకోట గోపాల్, టి. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ తత్త్వం సర్వ జనులకు శిరోధార్యం

**- ధర్మ పరిరక్షణ, కర్తవ్య నిర్వహణే శ్రీకృష్ణుని సందేశం: టీడీపీ బీసీ విభాగం**

శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 04:
ధర్మస్థాపన కోసం దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేసిన శ్రీకృష్ణ పరమాత్ముని తత్త్వం సర్వ జనులకు శిరోధార్యమని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాల సమీపంలోని శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బంధుప్రీతి, వ్యామోహంతో ధర్మాన్ని విస్మరించబోయిన అర్జునుడికి కర్తవ్యాన్ని బోధించిన శ్రీకృష్ణుని గీతా సందేశం నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమన్నారు. "ఫలితాన్ని ఆశించకుండా మన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించాలి" అనే శ్రీకృష్ణుని బోధ జగద్విఖ్యాతమైందని తెలిపారు.
దుఃఖంలో కుంగిపోకుండా, సంతోషంలో పొంగిపోకుండా రాగద్వేషాలను అదుపులో ఉంచుకుని స్థితప్రజ్ఞుడిగా జీవించాలన్న శ్రీకృష్ణుని మార్గదర్శనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజల్లో ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, రమేష్ యాదవ్, మాస్టర్ మణిదీప్



తదితరులు పాల్గొన్నారు.

## ఇత్తెహాదుల్ ఉలేమా వల్ -ఐయిమా ఇమాముల సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి 14వ నాతియా ముషాయిరా



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 4**
ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన వేడుకల్లో భాగంగా 5 వ తేదీ సెప్టెంబర్ 2026 ,శనివారం ఎస్బిఐ కాలనీలోని మస్జిద్ - ఎ- రసూల్ లో రాత్రి ఇషా నమాజ్ అనంతరం ఇత్తెహాదుల్ ఉలమా వల్ -ఐయిమా ఆ.ప్ర ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి "14వ నాతియా ముషాయిరా" ఏర్పాటు చేయడం అయినది. యూపి, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి గొప్ప ఉర్దూ కవులు పాల్గొని తమ నాత్ లు, గేయాలు వినిపించెదరు. అందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆహ్వానం. వివరాలకు నంద్యాల జిల్లా ఇత్తెహాదుల్ ఉలమా వల్ -ఐయిమా ఇమాముల సంఘం ప్రెసిడెంట్ హాఫీజ్ ముహమ్మద్ సలీం పర్వేజ్ ను(8341786444) సంప్రదించ గలరు. విలేకరుల సమావేశంలోఖాజి ముహమ్మద్ షఫీవుల్లా ఖాస్మిఇత్తెహాదుల్ ఉలేమా వల్-ఐయిమా ఆ.ప్ర ప్రెసిడెంట్ తెలిపారు

# శ్రీకాళహస్తిలో ర్యాపిడో బైక్ టాక్సీ సేవలు ప్రారంభం

**- ప్రజలకు వేగవంతమైన రవాణా.. యువతకు ఉపాధి అవకాశాలు: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 04:**
శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజలకు, భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ర్యాపిడో (రాపిడో ) బైక్ టాక్సీ సేవలను శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ర్యాపిడో సేవలను అధికారికంగా ప్రారంభించిన ఆయన, ఈ ఆధునిక రవాణా సదుపాయం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు.

**వేగవంతమైన రవాణాకు ర్యాపిడో**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు, పర్యాటకులు వస్తుంటారని, వారికి తక్కువ ధరకే వేగంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ర్యాపిడో సేవలతో కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో బైక్ టాక్సీలు త్వరితగతిన రాకపోకలు సాగించేందుకు ఉపయోగపడతాయన్నారు.

**స్థానిక యువతకు స్వయం ఉపాధి**

యాప్ ఆధారిత ర్యాపిడో సేవల ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్ బైక్ రైడర్లుగా స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు నమ్మకమైన సేవలు అందిస్తూ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

















**సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత**

ప్రయాణికులు యాప్ ద్వారా నేరుగా రైడ్ బుక్ చేసుకునే సదుపాయం ఉండటంతో పారదర్శకమైన ఛార్జీలు, సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ర్యాపిడో సేవల ప్రారంభం అనంతరం స్థానిక ప్రజలతో పాటు ర్యాపిడో క్యాప్టెన్లతో ఎమ్మెల్యే ఆత్మీయంగా మాట్లాడారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు అందించే దిశగా ఈ సేవలు దోహదపడాలని ఆకాంక్షించారు. ప్రజా సౌకర్యార్థం ప్రారంభమైన ర్యాపిడో బైక్ టాక్సీ సేవలు శ్రీకాళహస్తిలో విజయవంతంగా కొనసాగాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు.

# పగిలిన పైప్‌లైన్.. 20 రోజులుగా నీటి వృథా!

**- కోట మండలం సిద్దవరం చల్లకాలువలో కలుస్తున్న తాగునీరు**
**- అధికారుల నిర్లక్ష్యంతో గ్రామస్తులకు నీటి కొరత**



**గూడూరు,పెన్, పవర్, సెప్టెంబర్ 04:**
కోట మండలం సిద్దవరం గ్రామం నుంచి ఇల్లకూరుపాడు గ్రామానికి వెళ్లే నీటి సరఫరా పైప్‌లైన్ సిద్దవరం చల్లకాలువ సమీపంలో పగిలిపోయి 20 రోజులుగా నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగిలిన పైప్‌లైన్ నుంచి పెద్దఎత్తున నీరు బయటకు వచ్చి చల్లకాలువలో కలుస్తున్నాయి. నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ ఇలా పగిలి రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నీటి కొరతతో ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు సరఫరా చేయాల్సిన నీరు చల్లకాలువలోకి వృథాగా వెళ్లిపోతోందని వారు పేర్కొన్నారు. పగిలిన పైప్‌లైన్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టడంతో పాటు ఇల్లకూరుపాడు గ్రామానికి సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 04:**
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న శ్రీకృష్ణ పరమాత్మ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వేద ఆశీర్వచనాలతో ఆధ్యాత్మిక వాతావరణం**

ముందుగా శ్రీకృష్ణ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో చీరి నాగేశ్వరరావు, గోపాల్, పులి రామచంద్ర, అప్పిని సుధాకర్, కుమార్, పఠాన్ ఫరీద్, గోర, ఫజల్, గఫూర్, శ్రీవారి సురేష్, జూమ్లేష, అస్లాం, జీవీకే రెడ్డి, సాగిరభి, భారతమ్మ, సాదిక్, అంకయ్య తదితరులతో పాటు శ్రీకాళహస్తి యాదవ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి, ఆధ్యాత్మికతతో ఘనంగా సాగాయి.







# ముగ్గురూ మహిళా ఉపాధ్యాయులే!

- కోట మండలానికి ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
- నేడు ఎంపీడీవో హాల్ లో సన్మాన కార్యక్రమం



**గూడూరు, పెన్ పవర్,సెప్టెంబర్, 04:**
సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కోట మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు కోట మండల విద్యాశాఖ అధికారులు శిరీష, మస్తానయ్య తెలిపారు. ప్రత్యేకత ఏమిటంటే.. ఎంపికైన ముగ్గురూ మహిళా ఉపాధ్యాయులే కావడం విశేషం. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో ఊనుగుంటపాళెం ఎంపీపీ పాఠశాల ఎం. పద్మమ్మ(ఎస్జీటీ), కోట ఎంపీపీ పాఠశాల ఎన్. రమాదేవి(ఎస్జీటీ), ఏఎస్ పురం ఎంపీపీ పాఠశాల ఎం. మంజుల(ఎస్జీటీ) ఉన్నారు. రేపు మధ్యాహ్నం 2 గంటలకు కోట ఎంపీడీవో సమావేశ మందిరంలో జరిగే కార్యక్రమానికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు బంధుమిత్రులతో హాజరు కావాలని అధికారులు సూచించారు. ఈ సన్మాన కార్యక్రమానికి మండలంలోని మిగతా ఉపాధ్యాయులందరూ కచ్చితంగా హాజరు కావాలని వారు కోరారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి ఎంపీ సీఎం రమేష్

## ఎంపీకి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు





**శ్రీకాళహస్తి , పెన్ పవర్,సెప్టెంబర్ 04:**
శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్కు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో కలిసి టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గాలి చలపతి నాయుడు, దశరథ చారి, సుబ్బయ్య, పేట బాలాజీ, యువార్ధన, వజ్రం కిషోర్ తదితరులు ఎంపీ సీఎం రమేష్ను కలిసి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.అనంతరం నాయకులు స్వామివారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గ ప్రజల సంక్షేమం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నాయకుల మధ్య చర్చ జరిగినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నాయకత్వంలో సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చుక్కలనిడుగు నుంచి జనసేనలోకి యువత..

## కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం





**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 04:**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని చుక్కలనిడుగు గ్రామపంచాయతీకి చెందిన యువకులు చుక్కల విజయ్ కుమార్, శ్రీను, రాజా జనసేన పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

**యువతకు జనసేన వేదిక.. ప్రజాసేవే లక్ష్యం కొట్టే సాయి ప్రసాద్**
ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆలోచన ఉన్న ప్రతి యువకుడికి జనసేన పార్టీ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పారదర్శక రాజకీయ విధానం, ప్రజాసేవ లక్ష్యాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు.గ్రామస్థాయిలో జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి యువత చురుగ్గా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జయప్రకాష్ కుమార్, గరికపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ శ్రావణ శుక్రవారం లక్ష కుంకుమార్చన



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 4.**
శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం నాల్గవ శ్రావణ శుక్రవారం పర్వదినం పురస్కరించుకొని దేవస్థానం నందు సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించుట జరిగినది. దేవస్థానం అలంకార మండపం నందు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి ఆలయ అర్చకులు, వేద పండితులు లక్ష కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి దేవస్థాన సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ధర్మకర్త మండలి సభ్యులు భక్తులు సౌకర్యార్థం త్రాగునీరు, ఉచిత ప్రసాదములు, క్యూ లైన్, ఉచిత అన్నదానం తదితర ఏర్పాట్లు పర్యవేక్షించారు. శుక్రవారం సందర్భముగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకము సాయంత్రం శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు

# విద్యుత్ ఘాతానికి ప్రైవేట్ లైన్ మాన్ మృతి

## - విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణం అంటున్న ప్రజలు



**దొరవారిసత్రం : పెన్ పవర్, సెప్టెంబర్ 4**
విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని పాలెం పాడు గ్రామంలో జరిగింది.ఆ గ్రామ దళిత వాడలో ఉన్న విద్యుత్ స్తంభం పై ఎక్కి సమస్య సరిచేయాలని నిమిత్తంతోప్రైవేటు లైన్మెన్ గా పనిచేస్తున్న దొడ్డి గుంటకయ్య (36) విద్యుత్ ఘాతానికి బలై తీగలపైనే పడి మృతి చెందాడు. గుంటకయ్య ఎక్కిన త్రీ ఫేస్ స్తంభానికి ఇటు దళిత వాడలోని ట్రాన్స్ఫార్మర్, అటు బీసీ కాలనీలోని ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ సరఫరా జరుగుతుంది అని అక్కడి ప్రజలు అంటున్నారు. ఓవైపు మాత్రమే ట్రాన్స్ఫార్మర్ ఆపిస్తంభంపై ఎక్కడంతోనే విద్యుత్ ప్రమాద బారిన పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఈ సంఘటన చూసినవారు అంటున్నారు.ఏది ఏమైనా ఆ గ్రామానికి సంబంధించిన డిపార్ట్మెంట్ లైన్మెన్ ఆ సమయంలో అక్కడ లేకపోవడం, విద్యుత్ సరఫరా వంటి విషయాలు ప్రైవేట్ లైన్మెన్ కు తెలియకపోవడంతో ప్రమాద బారిన పడి ప్రాణాలు విడిచినట్లు అంటున్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు సంఘటనలలో ప్రైవేటు లైన్మెన్లు ఎందరో బలి అవుతున్నా డిపార్ట్మెంట్ తప్పిదాలను సరి చేయడం లేదని విమర్శిస్తున్నారు. జీవనోపాధి కోసం ప్రైవేట్ లైన్ మెన్ గా పనిచేస్తూ మృతి చెందడంతో భార్య, పిల్లల సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. విద్యుత్ తీగలపైనే చనిపోయిన మృతదేహం వేలాడుతున్న ఎవరు సాహసించి క్రిందికి దింపకపోవడంతో ఆ గ్రామానికి చెందిన మానవత్వవాది మద్దాలి. పేరయ్య పైనున్న శవాన్ని సాహసోపేతంగా, చాకచక్యంగా క్రిందికి దింపారు.ఈ సంఘటనతోఆ కుటుంబంతోపాటు, ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# మునగలపాలెంలో రైతులకు ఈ-పాస్‌బుక్స్ పంపిణీ







## - రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**ఏర్పేడు, పెన్ పవర్, సెప్టెంబరు 4:**
ఏర్పేడు మండలం మునగలపాలెం గ్రామంలో రైతులకు ఈ-పాస్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన చేతుల మీదుగా రైతులకు ఈ-పాస్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు భూమికి సంబంధించిన హక్కులు, రికార్డులు సక్రమంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, మోహన్ నాయుడు, శివశంకర్ రెడ్డి, గుడిమల్లం ఆలయ చైర్మన్ బత్తల గిరిబాబు, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, మండల తెలుగు యువత నాయకులు పూల హేమాక్షి, సూరి నాయుడు, ఎం ఆర్ ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే శశి నాయుడు, సురేంద్ర, బాబు నాయుడు, వేణు నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి క్రిష్ణప్ప మొదలియార్, యూనిట్ ఇన్‌చార్జీలు కేశినేని సుబ్రమణ్యం, రవి నాయుడు, రాచేటి సుబ్రమణ్యం, భాస్కర్ నాయుడు, పాక్స్ చైర్మన్ మహేష్ రెడ్డి, గుణా యాదవ్, వై. మనోహర్ నాయుడుతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నెల బల్లి తారు మిక్సింగ్ ప్లాంట్ తో వాయుకాలుష్యం- రోగాల బారిన పడనున్న జనం



**దొరవారి సత్రం: పెన్ పవర్, సెప్టెంబర్ 4**
నేడు వాయు కాలుష్యంతోస్వచ్ఛమైన ఆక్సిజన్ అందక అనేక రకమైన శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ప్రజా నివాసాలకు, నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతాలకు అతి సమీపంలో కాలుష్య పూరిత కర్మాగారాలు ఏర్పడడంతో ఆ పరిసర ప్రాంత ప్రజలు పలు రకాల శ్వాసకోశ సంబంధ వ్యాధుల బారిన పడే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇదే క్రమంలో దొరవారి సత్రం మండల పరిధిలోని చెన్నై-కలకత్తా జాతీయ రహదారికి అతి సమీపంలో, వాసమ్మ ఆశ్రమం వద్ద ఓ కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన తారు మిక్సింగ్ ప్లాంట్ నుండి కాలుష్య పూరిత దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని వాయు కాలుష్యం గా మారుస్తోంది. నెల బలి గిరిజన కాలనీ తో పాటు, హరిజనవాడకు సమీపంలో తారు మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడంనిబంధనలకు పాతర వేసినట్లుగా ఉంది. తారు మిక్సింగ్ సమయంలో ఎత్తు లేని చిమ్ని మసితో కూడిన పొగ సరాసరి గాలి ద్వారా గ్రామం వైపు వ్యాపిస్తోంది. దీంతో శ్వాసకోశ వ్యాధులైన ఆస్తమా, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె నరాల సంబంధం వ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గాలిలోని ప్రవహించే ధూళి, పొగ వల్ల శ్వాసనాళాలు వాపుకు గురైశ్వాస తీసుకోవడం కష్టతరం వంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడనున్నాయి. వాయు కాలుష్యంతో ప్రమాదకర ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నట్లుకొందరు వైద్యులు అంటున్నారు. ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు ఉన్నట్టా.. లేనట్టా: కాలుష్య సంబంధం కర్మాగారాలు నిర్మాణానికి ప్రథమంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి పొందాలి. అనంతరం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని కన్వర్షన్ జరగాలి,ఆయా పరిధిలో ఉన్న గ్రామ పరిపాలన వ్యవస్థనుండి అనుమతితో కూడిన ఎన్ ఓ సి పొందాలి,అదేవిధంగా ప్లాంట్ నిర్మాణం సమీపంలో ఉన్న గ్రామ ప్రజల అభిప్రాయం సేకరించాలి. ఆ యజమానిఇలాంటి అనుమతులు పక్కన పెట్టి అనధికారికంగాప్లాంట్ నిర్మించడం, ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపుతోంది. అంతేకాకుండా. జాతీయ రహదారికి 200 నుండి500 మీటర్లు దాటి ప్లాట్ నిర్మాణం జరిగి ఉండాలి. తెలుగు గంగా కాలువ బఫర్ జోన్ కు సమీపంలోనే నిర్మితమై ఉంది. పరిసర ప్రాంతం నలువైపులా దట్టమైన వృక్షాలు ఉండాలి.ప్లాంట్ పనిచేసేప్పుడు పొగను బయటకు విడుదల చేసే పొగ గొట్టం అతి తక్కువ ఎత్తులో ఉండడం వాయు కాలుష్యం అధికంగా జరుగుతోంది.జాతీయ రహదారిపై నిత్యం వాహనాల్లో వెళుతున్న వారంతా కూడారోడ్డుపైకి పొగ వెదజాలడంకలుషిత గాలిని పీల్చుకొనే పరిస్థితి ఏర్పడింది. నిబంధనలకు విరుద్ధంగాఅర కొర అనుమతులతోతారు మిక్సింగ్ ప్లాంటు నిర్మాణం, ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడినట్లుగా ఉంది. సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తక్షణం తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్న ప్లాంటును. తొలగించి ప్రజలు వాయుకాలుష్య రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ముక్కంటీ సేవలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 04:**
శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనార్థం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ ఆయనకు సాదర స్వాగతం పలికారు.
అనంతరం సీఎం రమేష్ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ వేదపండితులు ఆశీర్వచనం అందించడంతో పాటు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులతో బిల్డింగ్ వర్క్ పనులు చేయించిన నంద్యాల అచివర్స్ స్కూల్ యాజమాన్యంపై

## చర్యలు తీసుకోవాలి-- ఏఐవైఎఫ్ ఏఐటీయూసీ




**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 4**
విద్యార్థులతో బిల్డింగ్ పనులు చేయించిన అచివర్స్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, అచివర్స్ స్కూల్ గుర్తింపును రద్దు చేసి, స్కూల్ ను సీజ్ చేయాలి.అచివర్స్ యాజమాన్యంపై, సిబ్బందిపై బాల కార్మికుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలి విద్యాశాఖ అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు, ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి ధనుంజయ్చదువుల కోసం విద్యార్థులను పంపిస్తే బిల్డింగ్ వర్క్ పనులు చేయిస్తారా?గుట్టు చప్పుడు కాకుండా రాత్రి 10:00 దాటిన తర్వాత విద్యార్థులతో బిల్డింగ్ పనులు ఎన్ని రోజుల నుంచి చేయిస్తున్నారో విచారణ చేపట్టాలినంద్యాల జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారులు ఉన్నారా? లేక విద్యాశాఖ కార్యాలయాలను విడిచి వెళ్లారా?నంద్యాల పట్టణంలో ఎన్జీవోస్ కాలనీలో ఉన్నటువంటి అచివర్స్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులతో బండలు,పైపులు, బిల్డింగ్ ఇతర సామాగ్రిని మోయిస్తుంటే కల్లుండి చూడలేని పరిస్థితుల్లో విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారా?నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ లో ఉన్నటువంటి అచివర్స్ పాఠశాల యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా రాత్రి 10:00 గంటలు దాటిన సమయం తర్వాత చదువు కోసం వచ్చినటువంటి విద్యార్థులతో నిర్మాణంలో ఉన్నటువంటి బిల్డింగ్ పనులకు సంబంధించినటువంటి పైపులు, బండరాళ్లు, ఇతర సామాగ్రిని మొయించడం జరిగిందని విద్యార్థులు తల్లిదండ్రులు కష్టపడి చదువుకోవడానికి తమ పిల్లలకు వేలకు వేలు ఫీజులు కట్టి అచివర్స్ పాఠశాలలో హాస్టల్లో జాయిన్ చేస్తే పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో రాత్రిపూట వెట్టిచాకిరి చేయించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.ఈ ఘటన జరిగినప్పటికీ నంద్యాలలో విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం చాలా దారుణమని వారు అన్నారు.నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు కల్లుండి చూడలేని పరిస్థితుల్లో ఉన్నారని వారు అన్నారు. విద్యార్థులతో వెట్టిచాకి చేస్తున్నటువంటి ఘటన పైన విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు.కావున తక్షణమే నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయించినటువంటి అచివర్స్ స్కూల్ యాజమాన్యంపై బాల కార్మిక చట్టం ప్రకారం కేసులు నమోదు చేయించి, ఆ స్కూల్ యాజమాన్యం గుర్తింపును రద్దు చేసి, స్కూల్ ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ఏఐవైఎఫ్ , ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని, ప్రజా సమస్య పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేసి ఆ స్కూల్ గుర్తింపు రద్దు చేసేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## జనసేన సీనియర్ నాయకులు

# అట్ల. కృష్ణారావు జన్మదిన వేడుక






**నాయుడుపేట: పెన్ పవర్, సెప్టెంబర్ 4**

నాయుడుపేట పట్టణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, అట్ల. కృష్ణారావు జన్మదిన వేడుకను జనసైనికులు, వారధి రియల్ ఎస్టేట్ సారధులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న అట్ల.కృష్ణారావు జన్మదిన వేడుకను పురస్కరించుకునినాయుడుపేటలో ని చదలవాడ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ సమక్షంలో కేక్ కోసి పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు. ఉయ్యాల ప్రవీణ్ ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జన సైనికులు, అభిమానులు, స్నేహితులు పుట్టినరోజు వేడుకలో పాల్గొని శాలువా, పూలమాలల తో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గిండీ సతీష్, బాలు శెట్టి, నారే భాస్కర్, మున్నా, దినేష్, వారధి రియల్ ఎస్టేట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.


## నంద్యాల లో నిమజ్జనానికి చెరువుని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్--



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 04-**

వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నంద్యాల చెరువులో నీటిని నిల్వ చేసినట్లు అధికారులు తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో పారిశుధ్య ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న చెరువు కట్ట వద్ద జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. చెత్తాచెదారం తొలగింపు, పారిశుధ్య నిర్వహణతో పాటు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.కమిషనర్ వెంట మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్వైజర్లు మురళీధర్, శివ ప్రసాద్ రెడ్డితో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు--



నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 4

పాఠశాల విద్యాశాఖ, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

నంద్యాల కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్. హాల్లో శనివారం ఉదయం 10 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను సత్కరించడంతో పాటు విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర, బాధ్యతలపై కార్యక్రమంలో ప్రసంగాలు ఉండనున్నాయి.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్ధన్ రెడ్డి కోరారు.

## శ్రీకాళహస్తిలో మూగబోయిన శంకు సైరన్

### రిపేర్‌కు నిధులు లేకపోతే నేనే భరిస్తా: వైసీపీ నేత కె. చంద్రరాజు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 04:**

పట్టణ ప్రజలకు గంటగంటకూ సమయాన్ని తెలియజేస్తూ, వివిధ వర్గాల కార్యక్రమాలకు సంకేతంగా నిలిచిన శ్రీకాళహస్తి పురపాలక సంఘం శంకు సైరన్ మూగబోయింది. గత కొంతకాలంగా సైరన్ పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పట్టణంలో రాజుల కాలం నుంచి కొనసాగుతున్న ఈ శంకు సైరన్‌కు చారిత్రక ప్రాధాన్యతతో పాటు ప్రజలకు ఉపయోగకరమైన వ్యవస్థగా గుర్తింపు ఉంది. కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు, విద్యాసంస్థలు, ఇతర వర్గాల ప్రజలు సైరన్ శబ్దాన్ని ఆధారంగా చేసుకుని తమ కార్యకలాపాలను కొనసాగించేవారు. సైరన్ మరమ్మతు చేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై ప్రముఖ వ్యాపారవేత్త, వైసీపీ నేత కె. చంద్రరాజు స్పందిస్తూ.. శంకు సైరన్ మరమ్మతులకు నిధుల కొరత ఉంటే తానే స్వయంగా నిధులు అందజేస్తానని ప్రకటించారు.ప్రజలకు ఎంతో ఉపయోగపడే శంకు సైరన్‌ను వెంటనే మరమ్మతు చేసి తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## వేణుగోపాల స్వామికి వైభవంగా పుష్పయాగం

### టన్ను వివిధ రకాల పుష్పాలతో నేత్రపర్వంగా పుష్పార్చన



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ , సెప్టెంబర్ 04:**

శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచు లక్ష్మి కాలనీలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పుష్పయాగ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా, నేత్రపర్వంగా నిర్వహించారు. ఉభయదాతలు చల్లా చెంచు రత్నం యాదవ్‌శ్యామల దంపతులు సుమారు ఒక టన్ను వివిధ రకాల పుష్పాలను సమకూర్చారు.ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ వేణుగోపాల స్వామివారికి పుష్పార్చన నిర్వహించారు. పుష్పాలంకార ప్రియుడైన శ్రీకృష్ణ భగవానుడి పాదాల చెంత వివిధ రకాల పుష్పాలను సమర్పించడంతో ఆలయం సుందర శోభను సంతరించుకుంది. పుష్పయాగాన్ని తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వంతో స్వామివారిని దర్శించుకుని ప్రణమిల్లారు.అనంతరం స్వామివారికి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి పూర్ణహారతి నిర్వహించారు. ఉభయదాతలు చల్లా చెంచు రత్నం యాదవ్‌శ్యామల దంపతులకు అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి, యాదవ సంఘం నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, కామేష్ యాదవ్, రామకృష్ణ, దశయ్య, మణి, వెంకటచలం, రమణయ్య, మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆడండి.. గెలవండి.. ప్రపంచాన్ని చూడండి

- క్రీడాకారులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపు
- క్రీడల్లో ప్రతిభ చూపితే ప్రపంచ స్థాయికి ఎదిగే అవకాశాలు
- బాల్ బ్యాడ్మింటన్‌కు నేషనల్ గేమ్స్‌లో తిరిగి చోటు కల్పించేందుకు కృషి
- చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి.. తల్లిదండ్రులు అండగా నిలవాలి





**నెల్లూరు పెన్ పవర్ సెప్టెంబర్ 4.**

నెల్లూరు, అల్లూరులో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ 12వ సీనియర్ స్త్రీ, పురుషుల అంతర జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్2026 ప్రారంభోత్సవంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డ పాల్గొన్నారు. సెప్టెంబరు 4, 5, 6 తేదీల్లో మూడు రోజుల పాటు రామకృష్ణ జూనియర్ & డిగ్రీ కాలేజ్‌లో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎంపీ ప్రారంభించారు. యరబోలు మురళీకృష్ణ రెడ్డి జ్ఞాపకార్థం ఈ ఛాంపియన్‌షిప్‌ను అల్లూరులో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని చెప్పారు. చదువుతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు, యువత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బాల్ బ్యాడ్మింటన్‌ను స్కూల్ గేమ్స్ కేటగిరీలో నేషనల్ గేమ్స్ నుంచి తొలగించినట్లు తన దృష్టికి వచ్చిందని ఎంపీ తెలిపారు. దీనిపై తనకు ఒక వినతిపత్రం అందిస్తే, బాల్ బ్యాడ్మింటన్‌ను తిరిగి నేషనల్ గేమ్స్‌లో చేర్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తాను కూడా చిన్న వయసులో ఆంధ్రప్రదేశ్ తరఫున అండర్19 క్రికెట్ ఆడినట్లు ఎంపి గుర్తు చేసుకున్నారు. ఒక సందర్భంలో ప్రముఖ క్రికెటర్ శ్రీ సునీల్ గావస్కర్ తో కలిసి ఆడే అవకాశం తనకు లభించిందని తెలిపారు. ఆయనను ఆటోగ్రాఫ్ అడిగినప్పుడు 'ప్లే ద గేమ్ అండ్ సీ ద వరల్డ్' అని రెండు మాటలు రాశారని, అంటే ఆట ఆడండి.. ప్రపంచాన్ని చూడండి అనే సందేశాన్ని ఇచ్చారని చెప్పారు.క్రీడాకారులందరూ కూడా కష్టపడి ఆడి ఆ స్థాయికి ఎదగాలని, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి శ్రీమతి పీవీ సింధు ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆమె కూడా తమ స్థాయి నుంచే ప్రారంభించి ప్రపంచ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగారని గుర్తు చేశారు. క్రీడలు కూడా జీవితంలో కీలకమైన మలుపు తీసుకురాగలవని తెలిపారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఎంపీ కోరారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా పిల్లలను ప్రోత్సహిస్తే వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న అన్ని జిల్లాల క్రీడాకారులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఓడినా, గెలిచినా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని, తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక సుబ్బయ్య జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు.

# వినాయక చవితి ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

-" సిఐ సంగమేశ్వర రావు"
- ప్రతి మండపానికి అనుమతులు తప్పనిసరి
- " ఎస్ఐ దారం.ఆదిలక్ష్మి "

**పెళ్లకూరు : పెన్ పవర్, సెప్టెంబర్ 4**





ఈ నెల 14న మండల ప్రజలు జరుపుకోనున్న వినాయక చవితి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సిఐ సంగమేశ్వర రావు హెచ్చరించారు. ప్రతి గ్రామంలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటుచేసిన వాటి కన్నిటికి పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి అని ఎస్ఐ దారం.ఆదిలక్ష్మి సూచించారు. ముందస్తుగా చవితి ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు, అల్లర్లు, శబ్ద కాలుష్యం కలిగించే డీజే లు వంటి వాటి వల్ల అవరోధాలు, జరగకుండా శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులకు పెళ్లకూరు పి ఎస్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి వేళలు ప్రజలకు నిద్ర భంగం కలిగించకుండా పరిమితి సౌండ్ పాటించాలని. మద్యం సేవించి అల్లరితో కూడిన ఆటపాటలు పూర్తిగా నిషేధం అని ఆదేశించారు. నిమజ్జన సమయంలో మద్యం సేవించి వాహనం నడపడం,
వంటి వాటిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. తూపిలపాలెం సముద్ర తీరంలో విగ్రహ నిమజ్జనాలు ఉదయం 6 నుండి సాయంత్రం 4:00 గంటలు వరకు మాత్రమే నిమజ్జనానికి అనుమతి ఉందని, ఆ పై వెళితే అక్కడ పోలీసులు అనుమతించారని తెలియజేశారు. పవిత్ర వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో ఆచరించుకోవాలని, ఎక్కడ నిబంధనలకు విరుద్ధంగా పలు కార్యక్రమాలకు పాల్పడి కేసులు పాలు కావద్దని ముందుస్తే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సంగమేశ్వర రావు, ఎస్ ఐ దారం.ఆదిలక్ష్మి, వినాయక ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు వేడుకలు

- **పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున కేక్ కటింగ్, శాలువాలు, పూలమాలలతో సత్కారం**
- **అభిమానులు, కార్యకర్తల సమక్షంలో డీజేలతో హోరెత్తిన సంబరాలు**

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 04**



నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ జన్మదిన వేడుకలు నంద్యాల నియోజకవర్గ పరిధిలో అత్యంత వైభవంగా జరిగాయి. నంద్యాల పట్టణంలోని పలు వార్డులతో పాటు స్థానిక టిడిపి కార్యాలయంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తల కోలాహలం, డీజే పాటల నడుమ పండుగ వాతావరణం నెలకొంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసందోహం మధ్య ఎన్ఎండి ఫిరోజ్ భారీ కేకలను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు ఆయనకు భారీ పూలమాలలు, శాలువాలు కప్పి, బొకేలు అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను ప్రారంభించి రక్తదానం చేసిన అభిమానులకు సర్టిఫికెట్లను ఇచ్చారు. అలాగే నందాల ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి రోగులకు అన్నదాన కార్యక్రమం చేశారు. నియోజకవర్గంలోని పలు వార్డుల్లో సైతం స్థానిక కార్యకర్తలు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే పార్టీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి ఫిరోజ్ గారు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆశీర్వదించడం మరియు ప్రార్థించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. తనపై ఎనలేని ప్రేమ, అభిమానాన్ని చూపిస్తూ పుట్టినరోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులకు, స్వయంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బుచ్చి 18 అవార్డులో విపిఆర్ నేత్ర వాహనం సేవలు

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 4.**





బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలో 18 వ వార్డులో వి పి ఆర్ నేత్ర వాహనం సేవలు నిర్వహించడం జరిగింది
టౌన్ అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతూ
విపిఆర్ ఎంతోమందికి ఈ 'నేత్ర' అనే కార్యక్రమం ద్వారా వెలుగు నింపాలనేటువంటి సంకల్పంతో ఒక కాన్సెప్ట్ తీసుకొని, ఈ కార్యక్రమాన్ని రూపొందించడం చాలా సంతోషకరమైన విషయం. ఎంతోమందికి ఈ కార్యక్రమం ద్వారా వెలుగు నింపడం అనేది చాలా...ఈరోజు 18వ వార్డు పోలేరమ్మ గుడి దగ్గర పెట్టడం జరిగింది. అందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వచ్చారు, అయినా గాని 300 పైన రీచ్ అయ్యారు ఇప్పుడు ఇంచుమించుగా 10 గంటల దాకా నైట్ అంతా కూడా పెట్టినా గాని జనాలు వస్తున్నారు. అయినా వీలైన...అందరికీ కంటిచూపు చూసి, అప్పటికప్పుడే అత్యవసరం అనుకున్న వాళ్లకి అప్పటికప్పుడే అద్దాలు ఉచితంగా ఇస్తున్నారు ఎవరూ ఒక్క రూపాయి కూడా ఇయ్యాల్సిన అవసరం లేదు ఉచితంగా అద్దాలు ఇస్తారు. ఒకవేళ ఏదైనా ఆపరేషన్ చేయవలసి వస్తే మీ ఫోన్ నంబర్ తీసుకొని, మీకు వాట్సాప్ ద్వారా లేదా ఫోన్ ద్వారా ఏదైనా అవసరం అనుకుంటే తిరుపతికి అయినా తీసుకెళ్లి వైద్యం చేయించి మీ కళ్లు వచ్చేలా చేయాలని...వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం టౌన్ లో ఎక్కడా ఇబ్బంది పడకూడదు, కంటిచూపు ఇబ్బంది పడకూడదు అనేటువంటి సంకల్పంతో ఈ 'విపిఆర్ నేత్ర' అనేటువంటి వాహనాన్ని పంపించి ప్రతి వార్డు తిరుగుతోంది. కచ్చితంగా అందరూ సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు... మేము ఇస్తున్నటువంటి సందేశం ద్వారానే మీరు ఎక్కడున్నా గాని మీకు ఇబ్బంది అనిపిస్తే, కళ్లు కొద్దిగా తేడా ఉన్నా గాని వచ్చి చూపించుకోవచ్చు. ఏమీ ఇబ్బంది లేదు.ఆటోల ద్వారా ప్రచారం కూడా చేస్తున్నాము. ఆ ప్రచారం ద్వారా తెలుసుకొని మీరు వచ్చి ప్రతి ఒక్కరూ చూపించుకోండి. అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు కళ్ళు పరీక్ష చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో దొడ్ల కోదండరామిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి టిడిపి నాయకులు నాగసాయి సుమన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## : రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**- నంద్యాలలో ఘనంగా "ప్రజా దర్బార్"**

**- అర్జీలను స్వయంగా స్వీకరించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్**



నంద్యాల, ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 04:ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... "ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడటమే మా ప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో

## కృష్ణ నామస్మరణతో.. అంబేద్కర్‌నగర్ మార్మోగుతోంది!



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 4.**

బుచ్చిరెడ్డిపాలెంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.త్రైత సిద్ధాంతం బుచ్చిరెడ్డిపాలెం శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్‌నగర్ 3వ వీధిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు, సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక పూజలు.. అనంతరం భగవద్గీతపై జ్ఞాన చర్చలు జరగనున్నాయి.శ్రీకృష్ణుని బోధనలు, ధర్మం, కర్తవ్యనిష్ఠ, ఆధ్యాత్మిక సందేశాలను భక్తులకు వివరించనున్నారు. మంగళహారతులతోపాటు భక్తులకు అన్నప్రసాదం అందించనున్నారు.ఉత్సవం మాత్రమే కాదు.. ఆధ్యాత్మిక చైతన్యానికి వేదికగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

# పోలీసుల సత్వర స్పందనకు శభాష్..!

## - ఆన్‌లైన్‌లో మోటార్‌సైకిల్ కొనుగోలు వ్యవహారంలో బాధితుడికి న్యాయం

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 4**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి జిల్లా, చీకియ చందోలి గ్రామానికి చెందిన సత్యం పాండే (24) ఆన్‌లైన్‌లో టీ.వీ.ఎస్ రైడర్ మోటార్‌సైకిల్‌ను కొనుగోలు చేసేందుకు నంద్యాల జిల్లా సంజామల మండలం ఆల్వకొండ గ్రామానికి చెందిన గిరి హుస్సేన్‌తో ఫోన్ ద్వారా సంప్రదించాడు.మోటార్‌సైకిల్ ధరను రూ.40,000/-గా నిర్ణయించుకుని, సత్యం పాండే ఇప్పటికే రూ.30,000/-నుగ్రాఫ్రశీఅవూవ ద్వారా చెల్లించాడు. మిగిలిన రూ.10,000/- చెల్లిస్తే వాహనాన్ని ట్రాన్స్‌పోర్ట్ ద్వారా పంపాలని కోరగా, హుస్సేన్ మరో రూ.20,000/- చెల్లించాలని చెప్పడంతో సత్యం పాండే నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఫోన్ ద్వారా సంప్రదించాడు.వెంటనే స్పందించిన పోలీసులు ఈ విషయాన్ని సంజామల ఎస్ఐ ) రమణయ్య, కోయిలకుంట్ల సీఐ శ్రీ హనుమంతు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. వారు హుస్సేన్‌ను పిలిపించి ఇరువర్గాల సమస్యను పరిష్కరించారు. ముందుగా అంగీకరించిన ప్రకారం సత్యం పాండే మిగిలిన రూ.10,000/- చెల్లించగా, హుస్సేన్ మోటార్‌సైకిల్‌ను అతనికి అప్పగించాడు.సత్యం పాండేకు తెలుగు తెలియకపోవడం, హుస్సేన్‌కు హిందీ అర్థం కాకపోవడం



వల్ల ఏర్పడిన భాషా సమస్యను కూడా పోలీసులు పరిష్కరించి ఇరువురికి న్యాయం చేశారు.పోలీసులు సత్వరమే స్పందించి తన సమస్యను పరిష్కరించినందుకు సత్యం పాండే నంద్యాల జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసి, పోలీసుల స్పందనపై సంతోషం వ్యక్తం చేశాడు.

# సంగం కావలి కాలువలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**సంగం పెన్ పవర్ సెప్టెంబర్ 4.**

సంగం కావలి కాలువలో గల్లంతైన యువకుడు మోహన్ మృతదేహం లభ్యమైంది.సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై భోజ్యా నాయక్ స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో మోహన్ గల్లంతైన ప్రాంతానికి సమీపంలోనే అతని మృతదేహం లభించింది.పోలీసులు, స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కాలువ నుంచి వెలికితీశారు.అనంతరం కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం తరలించారు.

# శుక్రవారం సందర్భంగా అమ్మవారి ప్రాకార ఉత్సవం వైభవంగా నిర్వహణ


## - భక్తిశ్రద్ధలతో శ్రీ జ్ఞానప్రసూనాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 04:

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా శ్రీ జ్ఞానప్రసూనాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాకారంలో అమ్మవారి ప్రాకార ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు భక్తిపారవశ్యంలో





మునిగిపోయారు.అమ్మవారి ప్రాకార ఉత్సవంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

# నేడు అనగా శనివారం ఉదయం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కెనాల్ కు నీటి విడుదల.



నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 4

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలంలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కెనాల్ కు శనివారం ఉదయం నీరు విడుదల చేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం సాయంత్రం తెలిపారు. తాగునీటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ప్రజల దాహర్తి తీర్చడం మా మొదటి కర్తవ్యం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## ఘనంగా టిడిపి నేత వేలూరు మురళీకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**పెళ్లకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణా రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పెళ్లకూరు మండలం శిరిసనంబేడు గ్రామంలోని ఆయన స్వగృహంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వి కె ఆర్ బ్రదర్స్,సివిల్ కాంట్రాక్టర్స్ వేలూరు కళ్యాణ్ రెడ్డి,వేలూరు సాయి గిరిధర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్,రాజేంద్రప్రసాద్,గోవర్ధన్ రెడ్డి,పెంచలయ్య తదితరులు వేలూరు మురళీకృష్ణారెడ్డికి శాలువాలు కప్పి,సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి నేత మురళీకృష్ణారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవిస్తూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# రైతుల కన్నీళ్లు తుడుస్తామని చెప్పిన వైసీపీ నాయకులు..

## ఇప్పుడు నీళ్ల పేరుతో మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు.

### శిల్పా రవి అడిగిన ప్రతి ప్రశ్నకు నేను వాస్తవాలతోనే సమాధానం చెప్పాను.

**ఆళ్లగడ్డ పెన్ పవర్ సెప్టెంబర్ 4**

ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని విధాలుగా ఆదుకుంటామని మా కూటమి ప్రభుత్వం ముందే మాటిచ్చింది. ఆ మాటకు కట్టుబడే కేసీ కెనాల్ 16వ బ్లాక్ నుంచి దిగువ ప్రాంతాల తాగునీటి అవసరాల కోసం నీళ్లను విడుదల చేయించాం. తాగడానికి గానీ, సాగుకు గానీ నీరిచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది. మేము దాన్ని రాజకీయంగా చూడట్లేదు, బాధ్యతగా నెరవేరుస్తున్నాం.ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడతాయని, నా ప్రాంతంలో నీళ్ల కొరత రాకూడదనే ఉద్దేశంతో 'వరి వేసుకోవద్దు, ప్రత్యామ్నాయ పంటలు చూసుకోండి' అని ముందే రైతులకు చెప్పాను. ఇది నాకు రైతుల పట్ల ఉన్న బాధ్యత! కానీ వైసీపీ నాయకులు ఏం చేశారు? ప్రభుత్వం నీళ్లు విడుదల చేస్తుందని ముందే తెలుసుకుని, తీరా నీళ్లు వదిలే సమయానికి ధర్నాల డ్రామా మొదలుపెట్టారు. ఆ క్రెడిట్ ఏదో తాము పోరాడితేనే వచ్చినట్టు చెప్పుకోవడానికి ఇంత దిగజారాలా? రైతుల కష్టాలను అడ్డం పెట్టుకుని మాపై బురద జల్లి, పబ్లిసిటీ పిచ్చితో చేసే ఇలాంటి చిల్లర రాజకీయాలను ప్రజలెవరూ నమ్మరు.

శిల్పా రవి చొక్కా చినిగిపోయిందని కెమెరాల ముందు చూపిస్తూ ఫోజులు కొడితే సరిపోదు, వారి డ్రామాలకు వచ్చే రోజుల్లో ప్రజలే సరైన సమాధానం చెబుతారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గంగుల కుటుంబం సాగునీటి సలహాదారులుగా ఉండి జగన్మోహన్ రెడ్డికి ఏం సలహా ఇచ్చారు? రైతులు నీళ్ల కోసం వేడుకుంటే ఆకాశం వైపు చూపిస్తూ చేతులెత్తేసిన చరిత్ర మీది కాదా? ఏనాడూ రైతులకు రూపాయి మేలు చేయని వాళ్లు, ఇప్పుడు ప్రభుత్వం బాధ్యతగా నీళ్లు విడుదల చేస్తుంటే మధ్యలో



వచ్చి చొక్కాలు చింపుకుని హీరోయిజం చూపిస్తారా? వారి కపట నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

# సమస్య మీది- పరిష్కారం మాది

## " ప్రజా దర్బార్ లో ఎంఎల్ఏ విజయశ్రీ "



**సూళ్లూరుపేట : పెన్ పవర్, సెప్టెంబర్ 4**

సమస్య మీది- పరిష్కారం మాది అనే కోణంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శుక్రవారం సూళ్లూరుపేట లోని క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు సమర్పించిన అర్జీలను నిశితంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని హామీ ఇచ్చారు. మన ప్రభుత్వం పై ప్రజలు పెట్టుకున్న అన్నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సమస్యలకు సంబంధించిన అధికారులు వాటిని నిర్నిత గడువులోపు


పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారుల కృష్ణుని అవతారాలు, ఏఐ చిత్రాలతో కళకళలాడిన గృహాలు.



**విజయవాడ, పెన్ పవర్, సెప్టెంబర్, 4,**

శ్రావణ మాసంలో ఆత్రుతగా చూసే ఒక ఆధ్యాత్మిక ఆనందంతో కూడిన వేడుక శ్రీకృష్ణ పరమాత్ముడు భూమిపై అవతరించిన పవిత్రమైన పర్వదినం శ్రీకృష్ణ జన్మాష్టమి... కృష్ణం వందే జగద్గురుమ్ అని, కన్నయ్య, గోపయ్య అంటూ రకరకాల నామాలతో స్మరిస్తూ, స్తుతిస్తూ భక్తులు భక్తిపారవశ్యంలో పరవశించి పోతారు. అలాంటి శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా శుక్రవారం పిల్లలు, పెద్దలు ఆనందోత్సవాలు, భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామునే అభ్యంగన స్నానాలు ఆచరించి, ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలతో అలంకరించారు. ఇల్లంతా రంగవల్లులు, కన్నయ్య నడిచి వస్తాడని భావించి బాలకృష్ణుని పాదాలు వేసి అందంగా తీర్చిదిద్దారు. శ్రీకృష్ణ పరమాత్మునికి తులసి మాలలు, పారిజాత పుష్పాలతో పూజల నిర్వహించి ఆవు పాలు నైవేద్యం, పాలు, పెరుగు, వెన్న, మీగడ, అటుకులు బెల్లం సమర్పించారు. ఇంటిలోని చిన్నారులకు బాలకృష్ణుడు, గోపికల అవతారాలు వేసి, తమ పిల్లలలో కన్నయ్యను చూసుకుంటూ ముచ్చట తీర్చుకున్నారు.



# అక్టోబరులోనే స్థానిక సంస్థల ఎన్నికలు..క్లీన్‌స్వీప్ లక్ష్యంగా పనిచేయాలి

- కూటమి శ్రేణులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం
- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 04:**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను అక్టోబర్‌లోనే పూర్తి చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసినట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. శుక్రవారం నరసరావుపేటలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీజనసేనబీజేపీ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి దిశానిర్దేశం చేసినట్లు వెల్లడించారు.స్థానిక సంస్థల ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించేలా రోడ్‌మ్యాప్ రూపొందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తొలిదశలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికలు, రెండో దశలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడో దశలో గ్రామ పంచాయతీలకు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే విధంగా కార్యాచరణ ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అంశాలను త్వరితగతిన పరిష్కరించుకుని నిర్ణీత సమయంలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు.

**బీసీలకు రిజర్వేషన్లపై ప్రత్యేక దృష్టి**

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని మంత్రి లోకేష్ విమర్శించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టిందని, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని తెలిపారు. వార్డులు, గ్రామాల వారీగా ఓటర్ల జాబితాల సవరణతో పాటు ఇతర ఎన్నికల ప్రక్రియలను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు.**గ్రూపు రాజకీయాలకు తావులేదు**

పార్టీలో అంతర్గత విభేదాలు, గ్రూపు రాజకీయాలకు ఎలాంటి అవకాశం ఇవ్వవద్దని మంత్రి నారా లోకేష్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నో మిస్‌ఫైర్.. నో క్లాష్ అనే నినాదంతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఒకే లక్ష్యంతో పనిచేయాలని సూచించినట్లు చెప్పారు. వార్డు స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కూటమి శ్రేణుల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని మంత్రి సూచించారని తెలిపారు.

# కూటమిలో మైక్రో మేనేజ్‌మెంట్

**ఏలూరు, సెప్టెంబర్ 4, పెన్ పవర్:**
నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. నియోజకవర్గానికి చెందిన 25 కేపీఐ సూచీల్లో 23 మైనస్ ఉన్నాయని సభాముఖంగా స్పష్టం చేస్తూ, నోడల్ అధికారిని మార్చాలని కలెక్టర్‌ను ఆదేశించడం, అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకోవడం కలకలం రేపింది. పాలనా సంస్కరణలు, పనితీరు ఆధారిత నాయకత్వంపై చంద్రబాబుకు ఉన్న పట్టుకు ఇది నిదర్శనమే అయినా, మిత్రపక్ష ఎమ్మెల్యేను ప్రజల ముందే అలా నిలదీయడం కూటమి ధర్మానికి విఘాతం కలిగిస్తుందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ అధినేతగా సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను చంద్రబాబు వేదికలపై లేదా సమీక్షా సమావేశాల్లో హెచ్చరించడం దశాబ్దాలుగా వస్తున్న శైలి. టీడీపీ ప్రజాప్రతినిధులు ఆ వ్యాఖ్యలను పార్టీ పెద్ద ఇచ్చే హెచ్చరికగా పరిగణిస్తారు. కానీ, కూటమి భాగస్వామి అయిన జనసేన పార్టీ ప్రజాప్రతినిధి విషయంలో అదే వ్యూహాన్ని వర్తింపజేయడం పొలిటికల్ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమేనని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేలు నేరుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తుండటంతో, వారి పనితీరుపై చర్యలు లేదా హెచ్చరికలు ఉంటే అంతర్గత సమన్వయ కమిటీల ద్వారా లేదా పవన్ కళ్యాణ్ ద్వారా ఇప్పించడమే సరైన పద్ధతిగా చెబుతున్నారు. ఈ బహిరంగ వ్యాఖ్యల పట్ల జనసేన కేడర్, జనసైనికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యేకు పనితీరు సరిగా లేకపోతే సరిదిద్దే బాధ్యత తమ అధినేత పవన్ కళ్యాణ్‌ది అని, మైకుల ముందుకు వచ్చి ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఇమేజ్‌ను ప్రజల ముందు తగ్గించడం వల్ల రాబోయే రోజుల్లో గ్రౌండ్ లెవెల్‌లో కేడర్ మధ్య వైషమ్యాలు పెరుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. మిత్రపక్ష నాయకుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పబ్లిక్ వేదికలపై మాట్లాడటం వల్ల క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఉండాల్సిన ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెద్ద రాజకీయ వివాదానికి ఆజ్యం పోసే అవకాశముంది. రేపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, పాలనాపరమైన లోపాలున్న ఏదేని టీడీపీ ఎమ్మెల్యేను లేదా టీడీపీ మంత్రుల నియోజకవర్గాలను ఉద్దేశించి ఇదే తరహాలో వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయనే ప్రశ్న వస్తోంది. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ ప్రజాప్రతినిధులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తే, అది పొత్తు ధర్మానికి ముగింపు పలికి రెండు పార్టీల మధ్య పరస్పర దాడులకు దారితీస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డేటా-డ్రివెన్ గవర్నెన్స్‌కు, రిపోర్ట్ కార్డులకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. పాలనలో సీనియారిటీ, పొత్తులు చూడకుండా పనితీరునే ప్రామాణికంగా తీసుకుంటారనే సందేశాన్ని ప్రజల్లోకి పంపాలనేది ఆయన ఆలోచన కావచ్చు. రాష్ట్రాభివృద్ధికి కూటమి స్థిరత్వం ఎంత ముఖ్యమో గ్రహించిన క్రమంలో, వ్యూహాత్మకంగా మైక్రో మేనేజ్‌మెంట్ వ్యాఖ్యలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయకపోవడం చంద్రబాబు చేసిన ఒక చిన్న రాజకీయ అంచనా పొరపాటేనని నిపుణులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించాలంటే రిపోర్ట్ కార్డులను అమలు చేయడం ఎంత ముఖ్యమో, మిత్రపక్షాల ఆత్మగౌరవాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యమన్న భావన వ్యక్తమవుతోంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## స్టీల్ ప్లాంట్ ఆస్తులు వేలం

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 4, పెన్ పవర్:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మిగులు భూముల్ని మరోసారి వేలం నిర్వహించబోతున్నారు. విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ, గాజువాక ఆటోనగర్ ప్రాంతం ఉన్న 459 ప్లాట్ల విక్రయానికి ఎన్ఎల్ఎంసీ (నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్) రూ.858.68 కోట్ల రిజర్వ్ ధరతో ఈ–-ఆక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నిధుల సమీకరణ, అసెట్ మానిటైజేషన్‌లో భాగంగా వేలంపాటకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని సీతమ్మధార పరిధిలో ఉన్న హెచ్‌బీ కాలనీలో 456 ప్లాట్లు 87,949.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.. వాటిని రూ.838.93 కోట్ల రిజర్వ్ ధరతో వేలానికి సిద్ధమయ్యారు. అలాగే గాజువాక ఆటోనగర్‌లోని బ్లాక్-- 2లో 2,728 చదరపు గజాలలో, మూడు బ్లాక్--3లోని 2894.44 చదరపు గజాల్లో ఉన్న రూ.19.75 కోట్లు విలువైన ప్లాట్లను వేలం వేయనున్నారు.ఈ ఏడాది అక్టోబర్ 12వతేదీన ఉదయం 11 గంటల నుంచి 243 ప్లాట్లకు.. 16వతేదీన ఉదయం 11 గంటల నుంచి 216 ప్లాట్లకు వేలం నిర్వహించనున్నారు. అక్టోబర్ 12న 243 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 8 సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అక్టోబర్ 16న 216 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 14 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఈ ప్లాట్లను చూడాలనుకుంటే కేవీ సుబ్బరాజు, 9849091798.. ఎం ఆంజనేయులు, 9989898999 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.35 ఏళ్ల క్రితం విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు ఉద్యోగుల కోసం సీతమ్మధార ప్రాంతంలోని హెచ్‌బీ కాలనీలో 22.19 ఎకరాల విస్తీర్ణంలో 830 క్వార్టర్లు నిర్మించారు. కానీ స్టీల్‌ప్లాంట్‌కు 15 కిలోమీటర్ల దూరంలో ఈ ప్లాట్లు ఉండటంతో ఉద్యోగులు అక్కడ ఉండటానికి ఆసక్తి చూపించలేదు. ఈ క్వార్టర్లకు సరైన నిర్వహణ లేకపోవడంతో శిథిలమైపోయాయి. ప్రస్తుతం ఈ ప్లాట్లు ఉన్న ప్రాంతంలో భూముల ధరలు పెరిగాయి. అక్కడ గజం రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షలు పలుకుతోందని చెబుతున్నారు. గతంలో ఈ-వేలం ద్వారానే హెచ్‌బీ కాలనీలో కొన్ని ప్లాట్లు విక్రయించగా.. రూ.150 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. ఇప్పుడు మరోసారి వేలానికి సిద్ధమవుతున్నారు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ, ఆటోనగర్‌లో ఉన్న భూములు.. హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాల్లో ఉన్న భూముల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. కానీ ఈ భూముల విక్రయించొద్దంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కోర్టులో పిల్ దాఖలు చేయడంతో స్టే విధించారు.. దీంతో కొన్నాళ్లు ఈ భూముల వేలం ప్రక్రియ ఆగిపోయింది.. మళ్లీ ఇప్పుడు మరోసారి భూముల వేలానికి సిద్ధమయ్యారు.

## ఆరణికి రాజకీయ ఇబ్బందులు

**తిరుపతి, సెప్టెంబర్ 4, పెన్ పవర్:** కొందరు పార్టీలు మారి ఎమ్మెల్యేలు కావచ్చు. అంత మాత్రాన పట్టున్న నియోజకవర్గంలో కాలరెగరేస్తే రాజకీయ భవిష్యత్ ఇబ్బందుల్లో పడే అవకాశముంది. ప్రస్తుతం జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిస్థితి కూడా అలాగే ఉంది. తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతలు, కార్యకర్తల నుంచి ఆయన వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. ఇక కూటమిలోని మిత్ర పక్షాలు కూడా ఆయనకు మద్దతుగా నిలిచే అవకాశం కనిపించడం లేదు. ఆయన తిరుపతి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడంతో పాటు, తమను కూడా దూరం పెట్టడంతో కూటమిలోని మిత్ర పక్షాల నుంచి ఆరణికి రాజకీయ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆయనపై ఉన్న అసంతృప్తి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడే అవకాశముందన్న ఆందోళన జనసేన నేతల్లో ఉంది. స్థానిక క్యాడర్ నుంచి... తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ క్యాడర్, స్థానిక నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జనసేన క్యాడర్‌ను పట్టించుకోకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కార్యకర్తలను, సీనియర్లను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.వైసీపీ నేతలతో సంబంధాలు కూడా ఆరణి శ్రీనివాసులుకు ఇబ్బందిగా మారాయంటున్నారు. కూటమి కార్యకర్తలను పక్కన పెట్టి, కొందరు వైసీపీ నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారాలలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యే బంధువులు, కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోవడం వివాదాస్పదమైంది. ఇప్పటికే ఆరణి శ్రీనివాసులుపై సొంత పార్టీ నేతలే ఫిర్యాదు చేయడంతో సమన్వయంతో పనిచేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్వయంగా ఆయనకు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఆరణి శ్రీనివాసులు వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చారు. 2019 లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి విజయం సాధించారు. నాడు తిరుపతి ప్రాంతంలోని అనేక మంది వైసీపీ నేతలతో సంబంధాలున్నాయి. ప్రధానంగా భూమన కరుణాకర్ రెడ్డితో ఆయనకు సన్నిహిత్యం ఉందంటారు. అలాగే మరి కొందరు వైసీపీ నేతలను కూడా ఆయన దగ్గర తీస్తున్నారన్న ఆరోపణలున్నాయి. విపక్ష వైసీపీ చేసే విమర్శలకు కూడా ఆరణి శ్రీనివాసులు కౌంటర్ ఇవ్వకపోవడం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై విమర్శలు చేసినా చూసీచూడనట్లు వ్యవహరించడంతో పార్టీ నాయకత్వం కూడా ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహంగా ఉందని తెలుస్తోంది. వివాదాలు లేకపోయినా.. అనేక ఆరోపణలు ఆరణి శ్రీనివాసులును చుట్టుముడుతుండటంతో ఆయన రాజకీయంగా ఇబ్బందులలో పడినట్లేనని సొంత పార్టీ నేతలే చెబుతుండటం విశేషం.

## నాదెండ్ల మనోహర్ పై అసహనం

**గుంటూరు, సెప్టెంబర్ 4, పెన్ పవర్:**
జనసేన పార్టీలో కీలక నేత నాదెండ్ల మనోహర్ పై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు. నాదెండ్ల తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కు రాజకీయంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న భావన క్యాడర్ లో నెలకొంది. అంతా తానే అయి.. అధినేతను ఎవరినీ కలవనివ్వకుండా, వాస్తవ విషయాలను చెప్పనివ్వకుండా దాచి ఉంచుతున్నారని సోషల్ మీడియా వేదికగా ఆరోపిస్తున్నారు. నాదెండ్ల మనోహర్ పై ఇటువంటి ఆరోపణలు కొత్తేమీ కాదు. జనసేన పార్టీ పెట్టిన నాటి నుంచి పవన్ కల్యాణ్ వెన్నంటే ఉన్న నాదెండ్లను పార్టీ నేతలు, కార్యకర్తలు వ్యతిరేకిస్తూనే వస్తున్నారు. తమ వ్యతిరేకతను సోషల్ మీడియాలో వ్యక్త పరుస్తున్నారు. అంతే తప్పించి సభల్లోనూ, సమావేశాల్లోనూ పవన్ కల్యాణ్ కు చెప్పేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. అయితే నాదెండ్ల కేవలం పవన్ చేసిన సూచనల మేరకే అమలు చేస్తున్నారని, ఇందులో ఆయన తప్పేముందని కూడా కొందరు నాదెండ్ల మనోహర్ ను సమర్థిస్తున్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండి.పార్టీలో కీలకంగా మారడంతో... ఇక ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురి కావడం, చంద్రబాబుతో భేటీలోనూ, పార్టీ నేతల సమావేశంలోనూ నాదెండ్ల మనోహర్ కీలకం గా వ్యవహరిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆయనను నమ్మి కీలక పాత్రను అప్పగించారని చెబుతున్నారు. జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పై పార్టీ క్యాడర్ మరియు నేతల్లో కొంత అసంతృప్తి ఉందనే ప్రచారం సోషల్ మీడియా మరియు కొన్ని రాజకీయ వర్గాల్లో సాగుతుంది. .ప్రస్తుతం జనసేన పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న తరుణంలో, నాయకత్వం మరియు క్యాడర్ మధ్య సమన్వయం కోసం ఆయన విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలిచే స్థానాల్లోనే పోటీ చేయాలని, బలం లేని చోట పోటీకి దిగవద్దని నాదెండ్ల మనోహర్ మనోహర్ వ్యాఖ్యానించడం దిగువ శ్రేణి నేతల్లో ఆగ్రహానికి కారణమయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపు తో పాటు పొత్తుల విషయంలో నాదెండ్ల మనోహర్ పవన్ ను తప్పుదోవ పట్టించి తిరిగి తమకు అన్యాయం చేయడానికి సిద్ధమయ్యారని కొందరు నేరుగానే ఆరోపిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో కూటమి పొత్తుల వల్ల కొందరు స్థానిక జనసేన నేతలకు పోటీ చేసే అవకాశం దక్కకపోవడంతో అంతర్గతంగా కొంత అసంతృప్తి వ్యక్తమైంది. కొన్ని నియోజకవర్గాల్లో స్థానిక నేతల మధ్య ఉన్న విభేదాలు, నాదెండ్ల మనోహర్ వైఖరిపై విమర్శలుగా మారాయి. కూటమి ప్రభుత్వం మరియు జనసేన పార్టీలో చీలికలు తేవడానికి వైసీపీ వంటి ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని జనసేన వర్గాలు మండిపడుతున్నాయి.పార్టీలో ఎటువంటి అంతర్గత విభేదాలు లేవని, జనసేనలో కేవలం "పవన్ కళ్యాణ్ గ్రూప్" మాత్రమే ఉందని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, వీరమహిళకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు.తాను ఎక్కడికి వెళ్లినా జనసైనికులు ఆత్మీయంగా పలకరిస్తున్నారని, పార్టీ శ్రేణులు అంతా ఐక్యంగా ఉన్నారని నాదెండ్ల మనోహర్ ఇటీవలే పేర్కొన్నారు.




**హైదరాబాద్ పెన్ పవర్:** అధికార టీడీపీ చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతోంది. 40 రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం శనివారం కోటి ఇళ్ల మైలురాయిని దాటినట్లు మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. రెండేళ్ల కూటమి పాలనా విజయాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా టీడీపీ అధిష్ఠానం 'ఇంటింటికి తెలుగుదేశం' ప్రారంభించింది. జూలై 27న మొదలైన ఈ కార్యక్రమాన్ని 45 రోజుల పాటు కొనసాగించాలని నిర్ణయించారు. కేబినెట్ మినిస్టర్ నుంచి సామాన్య కార్తకర్త వరకు ప్రతి ఒక్కరూ 'ఇంటింటికి తెలుగుదేశం'లో చురుగ్గా పాల్గొనాలని పార్టీ ఆదేశించింది. ఇక పార్టీ శ్రేణులు సైతం అధిష్టానం ఆదేశాల ప్రకారం పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించిందని అంటున్నారు.
ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో కోటి ఇళ్లను సందర్శించారని మంత్రి నారా లోకేశ్ చేసిన ట్వీట్ లో తెలిపారు. "కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో గొప్ప మైలురాయి స్థాపించారు" అంటూ మంత్రి కొనియాడారు. ఇంటింటి పర్యటనల్లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను కలిసి వివరించిన తీరు చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు.
కోటి ఇళ్లు సందర్శించడమే కాకుండా ఆయా కుటుంబాల సమస్యలు, స్థానిక అవసరాలు, ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన కార్యకర్తలను మంత్రి లోకేశ్ అభినందించారు. ఇక కోటి ఇళ్లకు టీడీపీ నేతలు వెళ్లారంటూ మంత్రి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇప్పటివరకు ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహించలేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మరికొద్దిరోజుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుండగా, టీడీపీ ముందస్తుగానే ప్రజల్లోకి వెళ్లి ఒక విడత ప్రచారం పూర్తిచేసినట్లుగా భావించాలని అంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతోపాటు ప్రజలతో నేరుగా కనెక్ట్ అయ్యే అవకాశం కలిగిందని అంటున్నారు.
మరోవైపు కూటమి ప్రభుత్వంలో టీడీపీ సొంతంగా నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నప్పటికీ టీడీపీ సొంతంగా ఈ కార్యక్రమం నిర్వహించింది. అయినప్పటికీ ఎక్కడా మిత్రపక్షాల మనోభావాలను ప్రభావితం చేసేలా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయంగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 40 రోజుల పాటు ప్రభుత్వ పెద్దలు ప్రజల్లో ఉన్నప్పటికీ ఎక్కడా నిరసన స్వరాలు వినిపించకుండా కార్యక్రమం సాగడం కూడా ప్రభుత్వానికి సానుకూల సంకేతంగా వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి నాలుగు కోట్ల ఓటర్లను పలకరించేలా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఫలితాలను ఇస్తున్న అక్షర ఆంధ్ర

**విజయవాడ, సెప్టెంబర్ 4, పెన్ పవర్:**
దేశంలోనే అత్యంత తక్కువ అక్షరాస్యత కలిగిన రాష్ట్రాల్లో ఒకటిగా విమర్శలు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్, గత రెండేళ్లలో సాధించిన ప్రగతి విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. 2024 నాటికి కేవలం 72.6 శాతంగా ఉన్న అక్షరాస్యత, 2026 నాటికి ఏకంగా 82.1 శాతానికి చేరుకుంది. జాతీయ సగటు కంటే వెనుకబడిన స్థితి నుంచి కేవలం రెండేళ్ల వ్యవధిలోనే దాదాపు 10 శాతం మేర అక్షరాస్యత పెరగడం వెనుక విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ చేపట్టిన పక్కా ప్రణాళికలు, క్షేత్రస్థాయి పరిశీలన, రిజల్ట్-ఓరియంటెడ్ విధానాలే ప్రధాన కారణం.ఈ భారీ మార్పుకు అక్షర ఆంధ్ర కార్యక్రమం వెన్నెముకగా నిలిచింది. విద్యా శాఖను చేపట్టిన వెంటనే నారా లోకేష్, కేవలం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోనే సరిపెట్టకుండా ఫలితాలు ఆధారంగా పనిచేసే ప్రత్యేక కార్యాచరణను అమలు చేశారు. సుమారు 11 ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో నిర్వహించిన అక్షరాస్యతా విభాగాలు, ఫీల్డ్ ప్రోగ్రామ్‌ల ద్వారా గత ఏడాది కాలంలోనే దాదాపు 25 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చడం లోకేష్ పరిపాలనా దక్షతకు అద్దం పడుతోంది.అంతేకాకుండా, పాఠశాల విద్యలో డ్రాపౌట్లను తగ్గించి హాజరు శాతాన్ని పెంచడంపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారు. రాజూఆ యాప్ ద్వారా బడికి దూరమైన 1.64 లక్షలకు పైగా పిల్లల డేటాను సేకరించి, వారిలో సుమారు 33 వేల మందిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, టీచర్ల హాజరును 98.97 శాతానికి తీసుకెళ్లడం విద్యావ్యవస్థలో వచ్చిన సమూల మార్పుకు ఉదాహరణ. ఉపాధ్యాయుల కొరత తీర్చే దిశగా నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, తల్లికి వందనం, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా విద్యార్థుల్లో జవాబుదారీతనాన్ని లోకేష్ పెంచగలిగారు.ఇప్పుడు ప్రభుత్వం విధించుకున్న ప్రతిష్టాత్మక లక్ష్యం సెప్టెంబర్ 2027 నాటికి 100% సంపూర్ణ అక్షరాస్యత సాధించడం. దీనికోసం 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, సెప్టెంబర్ 2027 నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చడానికి ప్రజాప్రతినిధులను, స్థానిక సంస్థలను భాగస్వాములను చేస్తూ టైమ్-బౌండ్ టార్గెట్లను నిర్దేశించారు. ఇది కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రతీ నియోజకవర్గంలో కార్యాచరణ వేగవంతం అయ్యేలా ఐఏఎస్ అధికారులతో క్రమం తప్పకుండా చేస్తున్న సమీక్షలే ఈ వృద్ధికి బలం చేకూరుస్తున్నాయి.గడిచిన రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో నమోదైన ఈ గణనీయమైన మార్పు నారా లోకేష్ రాజకీయ, పరిపాలనా సామర్థ్యానికి ఒక బలమైన రుజువుగా నిలుస్తోంది. ఒకప్పుడు జాతీయ స్థాయిలో అక్షరాస్యతలో ఆఖరి వరుసల్లో నిలిచిన ఏపీని, 2027 నాటికి దేశంలోనే మొదటి సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రాష్ట్రాలలో ఒకటిగా నిలిపేందుకు లోకేష్ వేస్తున్న అడుగులు ఆయన విజనరీ లీడర్‌షిప్‌ను స్పష్టం చేస్తున్నాయి.

# లోకల్ బాడీ ఎన్నికలకు కసరత్తు షురూ

**విజయవాడ, సెప్టెంబర్ 4 పెన్ పవర్:**
ఏపీలో కూటమి పార్టీలు స్థానిక ఎన్నికలు రెడీ అవుతున్నాయి. ఇప్పటికే జనసేన అధిష్ఠానం.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలతో వరుసగా భేటీ అవుతుంది. టీడీపీ కూడా ఎన్నికల కసరత్తును స్పీడప్ చేసింది. ఈ నెల 6, 7 తేదీల్లో టీడీపీ ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఏడు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ఎమ్మెల్యేలు అందరూ శిక్షణ తరగతులకు హాజరు కావాలని టీడీపీ కేంద్ర కార్యాలయం ఆదేశించింది. ఎన్నికల నిర్వహణ కసరత్తులో భాగంగా ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం మంత్రులు, కీలక నేతలతో సీఎం టింగ్ నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనులు, కూటమి పార్టీల సమన్వయంపై చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని, వాయిదా వేసే ప్రసక్తే లేదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిలో టీడీపీ మంత్రులతో ఆయన బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యేలకు ఎన్నికల గురించి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ నాటికి పూర్తవుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసి, అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని మంత్రి లోకేష్ నేతలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు దశలవారీగా జరుగుతాయని మంత్రి లోకేష్ తెలిపారు. మొదటిగా మున్సిపల్ ఎన్నికలు, ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఆపై పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించుకుని, అన్ని స్థానాల్లోనూ ఎన్నికలు నిర్వహించేలా ప్రయత్నిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో నిలిచిపోయిన అర్హులందరికీ అక్టోబర్ నెల నుంచి దశలవారీగా కొత్త పింఛన్లను మంజూరు చేస్తామని చెప్పారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. ఎస్ఐఆర్ ఓటర్ల జాబితానే స్థానిక సంస్థల ఎన్నికలకు

తుది జాబితాగా తీసుకోవాలని వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి ఫోర్సులో ఉన్న, చెల్లుబాటయ్యే ఓటర్ల జాబితానే ఎన్నికలకు ప్రాతిపదికగా తీసుకోవచ్చని ప్రభుత్వం చెబుతోంది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయి తుది ఓటర్ల జాబితా వచ్చే వరకు ఎన్నికలను ఆపాల్సిన అవసరం లేదని ప్రభుత్వ వైఖరిగా ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి అమల్లో ఉన్న ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు నుంచి అభ్యంతరాలు వచ్చినా.. వాటిని అధిగమించే మార్గాలపై ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అవసరమైతే పార్టీ పరంగా కూడా బీసీలకు ఓసీ జనరల్ కేటగిరీలో సీట్లు కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని టీడీపీ భావిస్తోంది.

# అభిషేక్ శర్మ కాదు.. వైభవ్ సూర్యవంశీకి సరైన ఓపెనింగ్ జోడి అతడే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగి భారత జాతీయ జట్టులోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. జూన్‌లో ఇంగ్లాండ్‌పై అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటికీ, ఆ తర్వాత జరిగిన జింబాబ్వే పర్యటనలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో తన ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పాడు. ఇప్పటివరకు తాను ఆడిన 6 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనూ అభిషేక్ శర్మతో కలిసే ఓపెనింగ్ చేశాడు. కానీ, సెప్టెంబర్ 13వ తేదీన ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగబోయే మ్యాచ్ ద్వారా వైభవ్ భారత్‌లో తన మొదటి మ్యాచ్ ఆడబోతున్న వేళ, ఓపెనింగ్ జోడీలో మార్పులు చేయాలని మాజీ వికెట్ కీపర్ దీప్ దాస్‌గుప్తా టీమిండియా మేనేజ్‌మెంట్‌కు కీలక సూచన చేశాడు.

**సంజూ శాంసన్ - వైభవ్ కాంబినేషన్ అదుర్స్:**
భారత టీ20 జట్టులో ప్రస్తుతం అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్‌లతో పాటు ఇషాన్ కిషన్ రూపంలో నలుగురు ఓపెనింగ్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన దాస్‌గుప్తా, ఇప్పటివరకు అభిషేక్ - వైభవ్, అభిషేక్ - సంజు కాంబినేషన్లను మాత్రమే చూశాం, ఇంకా సంజు - వైభవ్ జోడీని పరీక్షించలేదని పేర్కొన్నాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌లో సంజు శాంసన్‌ను వైభవ్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించేలా చేస్తే ఈ కాంబినేషన్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో క్లారిటీ వస్తుందని అభిప్రాయపడ్డాడు.

**అభిషేక్‌ను పక్కన పెట్టడం కాదు:**
ఈ సరికొత్త కాంబినేషన్ సూచనపై వివరణ ఇస్తూ, అభిషేక్ శర్మను జట్టు నుంచి తొలగించాలని తాను అనడం లేదని దాస్‌గుప్తా స్పష్టం చేశాడు.ద

రాబోయే టీ20 ప్రపంచకప్‌కు ముందు అందుబాటులో ఉన్న ప్రతి ఆటగాడికి, అన్ని కాంబినేషన్లకు తగినంత అవకాశం ఇవ్వడమే ప్రధాన లక్ష్యం.. మెగా టోర్నీకి ముందు జట్టుకు ఏ జోడీ బాగా సెట్ అవుతుందో అర్థం చేసుకోవడానికి, ఆటగాళ్లకు తగినంత మ్యాచ్ టైమ్ ఇవ్వడానికి ఇలాంటి ప్రయోగాలు ఎంతగానో ఉపయోగపడతాయని వెల్లడించాడు.

**రైట్ - లెఫ్ట్ కాంబినేషన్ అడ్వాంటేజ్:**
మరోవైపు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ ముగ్గురూ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు కావడం గమనార్హం. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన సంజు శాంసన్‌ను ఓపెనర్‌గా పంపడంతో జట్టుకు రైట్ - లెఫ్ట్ ఓపెనింగ్ కాంబినేషన్ అడ్వాంటేజ్ కూడా దక్కుతుందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మేనేజ్‌మెంట్ జింబాబ్వే సిరీస్ హీరో వైభవ్ పక్కన సంజు శాంసన్‌ను దించుతుందా లేక పాత ఓపెనింగ్ జోడీకే ప్రాధాన్యత ఇస్తుందా అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది.

# నేడు భారత్--పాక్ మహిళల క్రికెట్ సమరం.. ఎప్పుడు, ఎక్కడ చూడాలంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ఆసియా కప్ 2026లో భారత్--పాకిస్థాన్ జట్ల మధ్య ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 5న దుబాయ్ వేదికగా ఈ హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే సెమీఫైనల్ బెర్త్ ఖరారు చేసుకున్న భారత జట్టు.. గ్రూప్ దశను మరో విజయంతో ముగించాలని పట్టుదలగా ఉంది.

**హాంకాంగ్‌పై భారీ విజయం**
భారత్ తన గత మ్యాచ్‌లో హాంకాంగ్‌ను 137 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 193 పరుగులు చేసింది. స్మృతి మంధాన 124 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా.. అనంతరం భారత బౌలర్లు హాంకాంగ్ బ్యాటింగ్‌ను కేవలం 56 పరుగులకే కట్టడి చేశారు. దీప్తి శర్మ మూడు వికెట్లు తీసుకోగా, శ్రీ చరణి, నందిని శర్మ, ప్రీతికా రావల్ రెండేసి వికెట్లతో రాణించారు.

**భారత్-పాక్ మ్యాచ్ వివరాలు**
తేదీ: సెప్టెంబర్ 5, శనివారం
వేదిక: దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం
మ్యాచ్ ప్రారంభం: రాత్రి 8:00 గంటలకు (భారత కాలమానం)
టాస్: రాత్రి 7:30 గంటలకు
టీవీలో: సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్
ఆన్‌లైన్‌లో: సోనీ లివ్

మహిళల ఆసియా కప్ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతున్నాయి. భారత్--పాకిస్థాన్ పోరును కూడా సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీ లివ్‌లో ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

**సెమీఫైనల్‌కు ముందు కీలక మ్యాచ్**
భారత్ ఇప్పటికే నాకౌట్ దశకు చేరుకోవడంతో ఈ మ్యాచ్ ఫలితం కంటే సెమీఫైనల్‌కు ముందు జట్టు కూర్పు, ఆటగాళ్ల ఫామ్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉంది. స్మృతి మంధాన, షెఫాలీ వర్మ వంటి బ్యాటర్లు మంచి టచ్‌లో ఉండటం టీమిండియాకు సానుకూల అంశంగా మారింది. మరోవైపు పాకిస్థాన్ కూడా భారత్‌కు గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. దీంతో శనివారం రాత్రి జరిగే దాయాదుల పోరుపై క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు సిరాజ్, పడిక్కల్.. సౌత్ జోన్ జట్టులో చోటు!



**హైదరాబాద్ పెన్ పవర్:** దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరుకు భారత స్టార్ క్రికెటర్లు మహ్మద్ సిరాజ్, దేవదత్ పడిక్కల్ సిద్ధమయ్యారు. సెప్టెంబర్ 6 నుంచి ఈస్ట్ జోన్‌తో జరగనున్న ఫైనల్ కోసం సౌత్ జోన్ జట్టులో వీరిద్దరికీ చోటు దక్కింది. ఇటీవల శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లోనూ ఇద్దరూ భారత్ తరఫున ఆడారు. ఈ సిరీస్‌ను భారత్ 1-0తో గెలుచుకుంది.శ్రీలంక సిరీస్‌లో పడిక్కల్ అద్భుతంగా రాణించాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 328 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. మరోవైపు సిరాజ్ రెండు టెస్టుల్లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. అయితే దులీప్ ట్రోఫీ ఫైనల్ కోసం వీరిద్దరూ సౌత్ జోన్ జట్టులో ఎవరిని భర్తీ చేస్తారన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు.టీ20 జట్టులో రెగ్యులర్‌గా ఉంటున్న వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ కూడా ఫైనల్‌లో ఆడే అవకాశం ఉందని సమాచారం. సెప్టెంబర్ 10న దులీప్ ట్రోఫీ ఫైనల్ ముగియనుండగా.. సెప్టెంబర్ 13 నుంచి ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. అయినా ఫైనల్‌లో ఆడేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తిలక్ ఇప్పటికే చెప్పాడు. నార్త్ జోన్‌తో సెమీఫైనల్లో తిలక్ తొలి ఇన్నింగ్స్‌లో 116 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులతో ఆకట్టుకున్నాడు. సౌత్ జోన్ సెమీఫైనల్లో నార్త్‌ను 181 పరుగుల ఛేదనలో ఓడించింది. మరోవైపు ఈస్ట్ జోన్ 159 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి డిఫెండింగ్ ఛాంపియన్ సెంట్రల్ జోన్‌ను ఫైనల్ రేసు నుంచి తప్పించింది. ఇషాన్, సూర్యవంశీ ఆడకపోతే ఈస్ట్ జోన్ కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాల్సి ఉంటుంది. బెంగాల్‌కు చాలాకాలంగా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అభిమన్యు ఈశ్వరన్‌కు ఆ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

# యశ్ ఈసారి వెళ్లేది ఏ పరిశ్రమకి!

-కేజీఎఫ్- ఫ్రాంచైజ్‌తో కన్నడ చిత్ర పరిశ్రమ సరిహద్దులు దాటి పాన్-ఇండియా స్థాయిలో తిరుగులేని క్రేజ్‌ను సంపాదించుకున్నారు రాకింగ్ స్టార్ యశ్. ఒక్క సినిమాతో గ్లోబల్ గుర్తింపు తెచ్చుకున్న యశ్ ప్రతీ ప్రాజెక్ట్‌ను వ్యూహాత్మకంగా ఎంచుకుంటున్నారు. కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేసిన -కేజీఎఫ్- ప్రభంజనం అనంతరం .. మలయాళ పరిశ్రమకు చెందిన ప్రతిభావంతమైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో కలిసి -టాక్సిక్- చిత్రాన్ని పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. ఇటీవలే భారీ అంచనాల మధ్య విడుదలైందీ చిత్రం. ఇలా విభిన్న పరిశ్రమల ట్యాలెంట్ తో ముందుకు సాగుతున్న యశ్ తదుపరి చిత్రం కోసం ఏ పరిశ్రమ వైపు అడుగులు వేస్తారనేది ఆసక్తికరం.



యశ్ ప్రయాణాన్ని పరిశీలిస్తే ఆయన కేవలం ఒకే పరిశ్రమకు ఫార్ములాకు కట్టుబడి ఉండటం లేదని స్పష్టమవుతోంది. కన్నడ డైరెక్టర్‌తో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన యశ్ ఆ తర్వాత కేరళకు చెందిన ఆఫ్-బీట్ .. కంటెంట్-డ్రివెన్ ఫిల్మ్ మేకర్ గీతూ మోహన్‌దాస్‌ను ఎంచుకుని ఆశ్చర్యపరిచారు. ఈ ప్రయోగం ఆయన మేకింగ్‌లో .. కథల ఎంపికలో సరికొత్త కోణాన్ని ఆవిష్కరించింది. విభిన్న చిత్ర పరిశ్రమలలోని ప్రతిభను ఉపయోగిస్తూ గ్లోబల్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడమే లక్ష్యంగా యశ్ ప్రణాళికలు సాగుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే యశ్ తదుపరి చిత్రం ఏ ఇండస్ట్రీకి చెందిన దర్శకుడితో ఉండబోతోందనే దానిపై చర్చ నడుస్తోంది. ప్రస్తుతం



కోలీవుడ్ ..టాలీవుడ్ పరిశ్రమలకు చెందిన పలువురు అగ్ర దర్శకులు ఆయనతో సినిమాలు చేసేందుకు క్యూలో ఉన్నారని తెలిసింది. తమిళ పరిశ్రమలోని భారీ యాక్షన్ యూనివర్స్ సృష్టించే విజనరీ దర్శకులు, టాలీవుడ్‌లోని లార్జర్ ద్యాన్ లైఫ్ కాన్సెప్ట్‌లను తెరకెక్కించే స్టార్ డైరెక్టర్లు యశ్ కోసం పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌లను సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

ముఖ్యంగా టాలీవుడ్ మాస్ .. హై-వోల్టేజ్ డ్రామాలకు పెట్టింది పేరు . కోలీవుడ్ గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే .. స్టైలిష్ ప్రెజెంటేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుంది. యశ్ కున్న మాస్ ఇమేజ్‌కు టాలీవుడ్ దర్శకుడి విజన్ తోడైతే బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. కోలీవుడ్ లో ఉన్న టాలెంటెడ్ మేకర్స్‌తో జతకడితే యశ్ మార్కెట్ మరింత విస్తరించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండింటిలో యశ్ ఎవరికి ఓటు వేస్తారనేది ఆసక్తికరం. చివరిగతా ఉత్తరాది, దక్షిణాది సరిహద్దులను చెరిపేస్తూ ప్రతీ భాషలోని అత్యుత్తమ సాంకేతిక నిపుణులను, దర్శకులను ఒకే వేదికపైకి తెచ్చేలా యశ్ వ్యూహం కనిపిస్తోంది. అందుకే యశ్ తదుపరి ఎంపిక కూడా ప్రతిష్టాత్మకంగా ఊహించని కాంబినేషన్‌లో ఉండే అవకాశం ఉందనే ప్రచారం బలపడుతోంది. దీనిపై పూర్తి క్లారిటీ రావాలంటే మరింత సమయం పడుతుంది. ప్రస్తుతం యశ్ బాలీవుడ్ లో తెరకెక్కుతోన్న -రామాయణం-లో రావణుడి పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న చిత్రం మొదటి భాగం దీపావళి కానుకగా రిలీజ్ అవుతుంది.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965